# బీఆర్ఎస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షుడు
# పెంట్యాల పుల్లయ్య అరెస్ట్

చింతకాని సూర్య మేజర్ న్యూస్:- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్యను ఉద్రిక్త వాతావరణంలో గురువారం వైరా సీఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల కాలంలో లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతు గూని ప్రసాద్ కరెంట్ షాక్‌తో మృతిచెందిన విషయం అందరికి తెలిసిందే.



2లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శుక్రవారం 25, అక్టోబర్ 2024 8 పేజీలు

# అమలుకు నోచుకోని
# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు




- గత ప్రభుత్వం చేసిందే కాంగ్రెస్ చేస్తోంది.
- ఎన్నికల హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్
- మళ్లీ ప్రజాపాలన అన్నారు... ఆ ఊసే మరిచారు
- హామీలు అమలుకాలేదని మండిపడుతున్న ప్రజలు

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పదినెలలైంది. ఎన్నికల సమయంలో నేతలు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక కూడా అమలుచేయకపోవడంతో ఆరు గ్యారెంటీల హామీ అమలుకు నోచుకోలేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల పాటు ఆ పథకం. ఈ పథకం అంటూ పాలన సాగించారే తప్ప ప్రజలకు ఎంతమాత్రం ప్రయోజనం చేకూరలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చినప్పటికీ వారి పాలన కూడా గత పాలకుల మాదిరిగానే ఉండటంతో ప్రజలకు ప్రభుత్వ హామీలు అమలుకావనే స్పష్టత వారిలో వినిపిస్తోంది. ఆరు గ్యారెంటీలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రైతుభరోసా, యువవికాసంలో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలుకాలేదు ఏదో అధికారంలోకి వచ్చాం.. ప్రజలకు చేసినట్లు చూపించుకోవాలనే ఆరాటం కొద్దీ ఆ ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం కొంత మహిళలకు ఊరట కలిగించినప్పటికీ ఆ పథకంలో మహిళలకు ప్రతిఒక్కరికీ నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ నీటిమూటలుగానే మిగిలింది. మిగిలిన ఏ పథకం కూడా లబ్దిదారులకు లబ్దిచేకూర్చలేదు.

3లో



# రాష్ట్ర గవర్నర్‌కి
# అధికారుల ఘన స్వాగతం

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం సాయంత్రం సారపాకలోని ఐటీసీ గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. ఐటీసీ గెస్ట్ హౌస్ చేరుకున్న గవర్నర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవిలు వేర్వేరుగా పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.

2లో



# నీటి ఎద్దడి నివారణకు
# ప్రాధాన్యత ఇస్తున్నాం

- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతా
- తాగునీరు ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రూ.33లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత ప్రాధాన్యతనిస్తూ, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం, నందతండా గ్రామపంచాయతీ పరిధిలోని హౌసింగ్బోర్డు కాలనీలో రూ.33లక్షల ఏడిపి నిధులతో నందతండా, బృందావనం గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించనున్న వాటర్ ట్యాంకు గురువారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ త్రాగునీరు సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాలను, బస్తీలను గుర్తించామని, త్వరలో పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

2వ పేజీలో...

# తెరుచుకున్న ముద్దునూరు పాఠశాల
### కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- ఈనెల 21వ తేదీన నేటి దినపత్రిక సూర్యలో "మిథ్య శాఖ అధికారి మీకు ఇది తగునా" అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ స్పందించి గురువారం కుర్నవల్లి కాంప్లెక్స్ పరిధిలోని యుపిఎస్ ముద్దునూరు పాఠశాలను తెరిపించి,గ్రామస్తులతో పాఠశాల ఆవశ్యకతను వివరించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకారం అందించాలని ఆయన కోరారు.

సూర్య కథనానికి స్పందన



# రాష్ట్ర గవర్నర్‌కి అధికారుల ఘన స్వాగతం





మొదటి పేజీ తరువాయి

అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. గవర్నర్ కు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం రాత్రి ఐటీసీలోని అతిథి భవనంలో ఆయన బస చేశారు. శుక్రవారం ఉదయం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ వినయ్ కుమార్, తహాశీల్దార్ ముజాహిద్, ఎస్సై రాజేష్ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా మృతుని కుటుంబ సభ్యులను బంధువులను ప్రోత్సహించి పోలీసుల విధులకు భంగం కలిగించాడని ఇట్టి విషయమై పెంట్యాల పుల్లయ్య తో పాటు మరొకరిపై కేసు నమోదు చేయడం జరిగిందని చింతకాని మండల ఎస్సై యస్ కే నాగుల్ మీరా అన్నారు. పెంట్యాల పుల్లయ్యను పోలీసులు అరెస్టు చేస్తున్న సమయంలో గ్రామస్తులు పోలీసులను అడ్డుకున్న సమయంలో గ్రామంలో ఉద్ధృతి వాతావరణం నెలకొంది తమ నాయకుడిని ఏ కారణంతో అరెస్టు చేస్తున్నారని పోలీసు వాహనాలకు అడ్డుగా నిలుచుని పోలీసులతో వాదనకు దిగారు.

# నీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత ఇస్తున్నాం




మొదటి పేజీ తరువాయి

పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలతోపాటు గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలు ఉన్న మేజర్, మినీ నీటి పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని, వినియోగంలో లేని పథకాలకు మరమత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మిక వాడల్లో యాజమాన్యం నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్యాంక్ నిర్మాణాన్ని త్వరితగతిన నాణ్యతతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ కృష్ణ, అధికారులు తిరుమల్, భూమిక, పంచాయతి ప్రత్యేక అధికారి, స్థానిక నాయకులు వాసిరెడ్డి మురళి, రాంబాబు, పౌల్, గుండు శ్రీను, మహేష్, మాలోత్ మురళి, మంగీలాల్, శ్రీరామ్, రామోజీ, తులసీరామ్, మోహన్ రెడ్డి, మోహన్ రావు, తంబళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మునగ సాగుతో రైతులకు లాభదాయకం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** –రైతులు మునగ పంట సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి జి అనుష పేర్కొన్నారు. మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి రైతులకు మునగ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు వాణిజ్య పంటలపై మక్కువ పెంచుకోవాలని, ఎప్పుడూ ఒకే రకమైన పంటలు సాగు చేయవద్దని, పంటల మార్పిడి చేయటం వలన పెట్టుబడి భారం తగ్గుతుంది. ప్రభుత్వం మునగ సాగుకు ప్రోత్సాహకం అందిస్తుందని, సన్న చిన్న కారు రైతులు మునగ సాగు చేయాలన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు మునగ మొక్కలు, నిర్వహణ ఖర్చు ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సన్న చిన్న కారు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఏపీఓ ప్రమీల, ఈసీ వెంకటేశ్వరావు, రైతులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# మునగ,వెదురు పంటలపై రైతులకు శిక్షణ సదస్సు..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని నాగుపల్లి క్లస్టర్లో గల గండుగులపల్లి రైతు వేదికలో గురువారం మునగ, వెదురు పంటలపై రైతులకు శిక్షణ సదస్సు కార్యక్రమం అశ్వరావుపేట ఏడిఏ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ ఏ పటేల్ ఆదేశాల మేరకు మునగా వెదురు పంటలపై దృష్టి సారించాలని తెలిపారు అధిక లాభాలు పొందే దిశలో రైతులందరూ మునగా వెదురు పంటలను వేయాలని అన్నారు గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న ఆడ మగ అనే తేడా లేకుండా పెద్దవారిలో పిల్లలలో అధిక రక్తహీనత ఏర్పడడం జరుగుతుందని మునగాకు తినటం వలన రక్తహీనత నుండి ఆరోగ్యాలను మెరుగుపరచుకోవచ్చు అని అన్నారు ఈ క్రమంలోనే వెదురును బయోపిన్సింగ్ కు వాడుకోవచ్చునని



తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు..

# రైతులు మునగ సాగుతో అధిక లాభాలు పొందవచ్చు

### జడ్పీ సీఈవో చంద్రశేఖర్

**జూలూరు పాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని వినోభనగర్ గ్రామ పంచాయతీ ప్రజలతో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి కె చంద్రశేఖర్ సమావేశమయ్యారు. సమావేశంలో రైతులకు మునగ సాగు వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. మునగ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఎకరాకు వెయ్యి మొక్కల చొప్పున ఉచితంగా అందిస్తుందన్నారు. తక్కువ సమయంలో పంట రావడం వల్ల ఎక్కువ లాభాలు పొందవచ్చునని అన్నారు. మునగ అన్ని రకాల వాతావరణాన్ని తట్టుకుంటుందని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు విత్తనాలు నాటడం,ఎరువులు, మొక్కల పరిశీలన, సంరక్షణ కూలీ ఖర్చులు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్)ద్వారా విత్తనాలను ఉచితంగా అందిస్తామని తెలిపారు.రైతులు రూ 3500 ల పెట్టుబడితో మునగ పంటను సాగు చేసి, ఉపాధి హామీ పథకంలో పెట్టుబడిని తిరిగి పొందవచ్చునన్నారు. కనుక రైతులు మునగ పంటను అధిక విస్తీరణంలో సాగుచేస్తే లాభాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాళ్లూరి రవి, ఎంపీవో తులసిరామ్, ఏపిఓ రవి కుమార్, పంచాయతీ కార్యదర్శి చరణ్ రాజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# సోమయ్య కుటుంబానికి11500 ఆర్థిక సహాయం అందజేసిన మున్నూరు కాపు సంఘం నాయకులు

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** బిమొండికుంట గ్రామానికి చెందిన జంగిలి సోమయ్య దశ దిన ఖర్మలు కార్యక్రమం లో పాల్గొని చిత్ర పటానికి నివాళులు అర్పించి తమ ప్రగాఢకుటుసానుభూతి తెలియజేసి 11,500 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మున్నూరు కాపు సంఘం నాయకులు. ఈ కార్యక్రమం లో సంఘం అద్యక్షుడు కమటం వెంకటేశ్వర రావు,ఉపాధ్యక్షులు కాసరబాధ రాములు యువజన సంఘం మండల అద్యక్షుడు పర్వత నరేష్ నాయకులు తోట నర్సయ్య,పర్వత చందర్ రావు,జెట్టి సాంబశివరావు,మామిడి శ్రీను, కమటం నరేష్,మల్లం ప్రభాకర్,కంపెల్లి శ్రీను నాయుడు



,దండి రాములు తదితరులు పాల్గొన్నారు.

# అమలుకు నోచుకోని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు

మొదటి పేజీ తరువాయి

వృద్దులు, దివ్యాంగుల చేయూత పథకం సరేసరి. గత ప్రభుత్వం ఇచ్చిన దానికంటే పెంచి ఇస్తామని కాంగ్రెస్ పాలకులు ఎన్నికల్లో ఊదరగొట్టినా పది నెలలైనా పింఛన్ల పెంపు హామీ నెరవేరలేదు. గృహజ్యోతిలో 200 యూనిట్ల కరెంటు పథకంలో కొందరికే లబ్దిచేకూరింది. గ్యాస్ సిలిండర్ల విషయానికి వస్తే రూ.500లకు గ్యాస్ సిలిండర్ మాటేమో కానీ అసలు లబ్దిదారులకే నేటికీ ఆ పథకం వర్తింపు జరగలేదు. పూర్తి నగదు చెల్లించి గ్యాస్ సిలిండర్లను మహిళలు కొనుగోలు చేస్తు ఇదేం పాలన అంటూ మండిపడుతున్నారు. నిరుద్యోగుల పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. పేరుకే నోటిఫికేషన్లు చేస్తున్నారు తప్ప వారికి ఉద్యోగాల కల్పనలో ఎలాంటి అవకాశం రాలేదు. విద్యాభరోసా నేటికీ అందక చదువుకున్న యువత ఉద్యోగాల వేటలో తలమునకలవుతున్నారు.




### మహాలక్ష్మి పథకం ఉత్తదాయే..

ప్రభుత్వం ఆరుగ్యారెంటీల్లో మొదటిగా మహాలక్ష్మి పథకం అమలు చేయాలని భావించినప్పటికీ ఒక్క ఉచిత బస్సు మినహా మహిళలకు ఈ పథకంలో ఒరిగింది శూన్యమే ఇంటి వద్ద ఉన్న మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల హామీలో కాంగ్రెస్ ప్రకటించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కిందని మహిళామణులు అరిగోస పడుతున్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలు ఈ మహాలక్ష్మి పథకం వర్తిస్తే నెలలో వచ్చే రూ.2500లతో కుటుంబాన్ని పోషించుకోవచ్చుని భావించినప్పటికి నిరాశ అయిందని మహిళలు మండిపడుతున్నారు.

### కానరాని రైతుభరోసా

సీజన్ దాటిపోయినా నేటివరకు తెలంగాణ ప్రభుత్వం రైతుభరోసాను అందించలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎకరాకు రూ.10వేలు చొప్పున పంటల సాగుకు ముందే అన్నదాతకు రైతుబంధు పేరుతో రైతుల ఖాతాల్లో జమచేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ఒక దఫా రైతుభరోసా ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా కాకుండా పాత ప్రభుత్వం అమలుచేసిన రూ.10వేలను మాత్రమే కొందరు రైతుల ఖాతాల్లో జమ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో ప్రకటించిన విధంగా రైతుభరోసా వానాకాలం పంట సాగు పూర్తయినా ఇంకెప్పుడు వస్తుందోనని అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. రైతుభరోసా నగదు ఖాతాల్లో జమచేయకపోవడంతో అన్నదాతలు తమ వ్యవసాయ సాగుకు అప్పులు తీసుకువచ్చి సాగుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏరి కోరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుని అప్పులను కొని తెచ్చుకున్నట్లు ఉందని రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు.

### యువవికాసం వాడిపోయిందా...

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరుగ్యారెంటీల్లో విద్య ప్రధానమైనది. ఆ దిశగా యువతకు యువవికాసం పేరుతో అమలుచేస్తున్న పథకం వాడిపోయిందని చెప్పాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చదువుకున్న యువకులకు ఉద్యోగాలు కల్పించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఉద్యోగాలు వస్తాయని యువత ఎంతగానో కోరుకుంది ఆ దిశగా ప్రభుత్వం ఏర్పాటు కావడంతో యువతకు మాత్రం ఈ పథకం ద్వారా ఒరిగింది ఏమీలేదు చదువుకున్న విద్యార్థులకు విద్యాభరోసా కార్డు అమలుచేసి ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాటతప్పింది. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్లు ఏర్పాటు చేస్తామని చెప్పి ఊదరగొట్టింది. ఎన్నికల హామీలో చెప్పిన ఒక్క మాట కూడా అమలుచేయకపోవడంతో నిరుద్యోగులుగా మారిన వారంతా ఈసారి కూడా తమకు ఉద్యోగాలు దక్కుతాయా.. అంటూ పెదవివిరుస్తున్నారు. గత ప్రభుత్వ పాలన మాదిరిగానే కాంగ్రెస్ పాలన కూడా ఉందని యువత వ్యతిరేకతను వ్యక్తం చేస్తుంది.

### నాడు మొండిగోడలు...నేడు అదీ లేదు...

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు సొంతింటి కల కలగానే మిగిలి మొండిగోడలే దర్శనమిచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సొంతింటి కోసం ఎదురుచూసే నిరుపేదలకు ఆ కల నిజమవుతుందనుకుంటే కల కల్లగానే మిగిలింది. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతున్నా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న ఆరుగ్యారెంటీల్లో హామీని ప్రభుత్వం మర్చిపోయింది. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించేందుకు ఓ పక్క ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను వేస్తున్నప్పటికీ ఆ కమిటీలు మండలంలో ప్రహసనంగా మారాయి కమిటీల ఏర్పాటులో కాంగ్రెస్ నేతలే ఎక్కువగా ఉండటంతో అర్హులైన నిరుపేదలకు ఈసారి కూడా సొంతింటి కల నెరవేరదనే వాదనలూ, ఆరోపణలూ బలంగానే వినవస్తున్నాయి. ఆరుగ్యారెంటీల్లో ప్రధానమైన ఇందిరమ్మ ఇల్లు హామీని ప్రభుత్వం నెరవేర్చకుంటే నిరుపేదల ఆగ్రహానికి గురికాకతప్పదని ప్రజల నుంచి వాదనలు వినవస్తున్నాయి.

### గృహలబ్దిదారులకు ఆమడ దూరంలో గృహజ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీల కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారు. గత ఏడాది డిసెంబర్ నెలలో ప్రారంభమైన ప్రజాపాలనలో మండలంలో 4619 మందికి మాత్రమే గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల కరెంటుకు అర్హత సాధించారు. అయితే మొదటిలో వీరిలో కొందరికి ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో చాలామందికి అత్యధిక బిల్లులు రావడంతో వాటిని చెల్లించాలో. అగాలో తెలియక నానా అవస్థలు పడ్డారు. 200 యూనిట్ల కరెంటు ఉచితంగా వస్తుందని అనుకున్న లబ్దిదారులు కొందరైతే కొందరికి గ్యాస్ సిలిండర్ రూ.500లకే అమలుచేస్తామని ఈ పథకంలో చెప్పడంతో వారికి పూర్తిస్థాయిలో అర్హత లబించక గ్యాస్ లబ్దిదారులు సైతం అవస్థలు పడుతున్నారు. గ్యాస్ అర్హత విషయంలో ఇప్పటివరకు చాలామందికి గృహజ్యోతి పథకం అమలుకాక లబ్దిదారులు పూర్తి నగదును చెల్లించి గ్యాస్ కొనుక్కునే పరిస్థితి ఇప్పటికీ నెలకొంది. ఇదిలా ఉండగా కొత్తగా ప్రభుత్వం ఏర్పడిందని... ఈ క్రమంలో రూ.500లకే గ్యాస్ వస్తుందని మహిళలు భావించినప్పటికీ ఈ ప్రభుత్వ హయాంలో కూడా మహిళలకు వంటింటి కష్టాలు తప్పేలా లేవని ప్రభుత్వ పాలనా తీరుపై మండిపడుతున్నారు.

### పండుటాకులకు చేయూత' ఎక్కడ..

నేడో రేపో రాలిపోయే పండుటాకులకు గత ప్రభుత్వం ఆసరా పేరుతో రూ.2,016వేలు, దివ్యాంగులకు రూ.4016 అందించింది. అయితే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వృద్దులకు రూ.4000, దివ్యాంగులకు రూ.6000 ఇస్తామని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇది అమలవుతుందని అప్పటి కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి కాంగ్రెస్ రావడంతో పాటు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా ఆ హామీ ఇచ్చి 10 నెలలు జరుగుతున్నా నేటికీ వారికి చేయూత పథకంలో పింఛన్ పెంపు చేయకపోవడంతో పింఛన్ డబ్బుతోనే కాలం వెళ్లదీసే పండుటాకులు సైతం ప్రభుత్వ పనితీరును ఎండగడుతున్నారు. గత ప్రభుత్వం ఇచ్చే పింఛన్ సైతం సరైన సమయానికి బ్యాంకు ఖాతాల్లో జమచేయకపోవడంతో బ్యాంకుల చుట్టూ పింఛన్ పొమ్ము పడిందా.. లేదా అని వచ్చిపోయే వృద్దులు, దివ్యాంగుల బాధలు వర్ణణాతీతంగా మారాయి నిరుపేదలకు ఆపన్నహస్తంగా ఉన్న కాంగ్రెస్ నేడు వృద్దులు, దివ్యాంగులు పడుతున్న బాధలు పట్టించుకోవడంలేదని మా బాధలు వారికి కానరావడంలేదా. అని మండిపడుతున్నారు.

### వ్యవసాయ సాగు భారంగా మారింది : గద్దల బొందయ్య, రైతు, బూర్గంపాడు



తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్నదాత ఆనందంగా ఉన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే అన్నదాతకు తీరని నష్టం జరిగింది. రైతుభరోసా వ్యవసాయ సాగు సమయంలో ఇవ్వకపోవడంతో అప్పులు తెచ్చి వ్యవసాయం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అప్పు చేసి వ్యవసాయం చేయాలంటే అన్నదాతకు భారంగా మారింది వానాకాలం పంట సమయం ముగిసినా నేటికీ రైతు భరోసా అందలేదు.

### మహాలక్ష్మి మూగబోయింది : పాండు రాజకుమారి, గృహిణి, ఎంపీ బంజరు



మహిళలకు సంతోషాన్నిచ్చే పథకం మహాలక్ష్మి అనుకున్నాం. ఇంకేముంది ఎన్నికలయ్యాక అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం అమలుచేయకపోవడంతో పదినెలలైనా మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఇవ్వకపోవడంతో నేతల పాలపై విసుగొచ్చింది. ప్రతినెలా రూ.2500 ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ పథకం అమలు గురించి పట్టించుకోవడంలేదు. ఎన్నికల్లో అదరగొట్టే మాటలు చెప్పి పాలన చేజిక్కించుకున్నాక ఇలా మహిళలను మోసంచేయడం సిగ్గుచేటు.

### యువతకు ఉద్యోగాలు రావట్లేదు : పెంకె శ్రీనివాసరావు, నిరుద్యోగి, సోంపల్లి



ఉన్నత చదువులు చదివినా యువతకు నేడు ఉద్యోగాలు రావట్లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ ఉద్యోగాల కోసం కొట్లాడాం. ఆ సమయంలో కొంతమేరకు సఫలీకృతులమై కొద్ది సంఖ్యలో ఉద్యోగాలుతెచ్చుకున్నాం. అధికారం మారింది. ఇకనైనా నిరుద్యోగం ఉండదని అనుకున్నాం పాత పాలనే మళ్లీ వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దక్కేలా లేవు ఉన్నత చదువులు చదివినా వాటికి తగిన ఉద్యోగాలు రావడంలేదు. యువత బాగుపడేదెప్పుడో

# దేవాలయానికి గేటు వితరణ

## కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు వేముల నరేష్ బాబు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో కురుముల ఆరాధ్య దైవం బీరప్ప – కామరతి దేవాలయాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు. ఆ దేవాలయానికి గేటును కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు వేముల నరేష్ బాబు గురువారం వితరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాపురం గ్రామంలోని కొంతమంది మిత్రులు దేవాలయానికి గేటు కావాలని అడగడంతో సుమారు 17వేల రూపాయల వ్యయంతో గేటును ఏర్పాటుచేసి వితరణ చేసినట్లు తెలిపారు. అడిగిన వెంటనే గేటు ఏర్పాటు చేసినందుకు నరేష్ బాబుకు కురుమ సోదరులందరూ



ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బన్నే చెన్నారావు, కేశవులు, సత్యం, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చిర్రా సోములు గౌడ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్** – పైలెట్ కాలనీ రోడ్డు రామాలయం వీధి కి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చిర్రా సోములు గత కొన్ని రోజులక్రితం అనారోగ్యంతో బాధపడుతూ హార్ట్ ఎటాక్ రావడం వలన హార్ట్ కి 3 స్టంట్ లు వేయించుకున్న ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ కార్య క్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు మంజూరు పై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గత అసెంబ్లీ ఎన్నికల హామీలలో భాగంగా మండల పరిధిలోని జగ్గు తండా నుండి లక్ష్మీదేవి పల్లికి రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు మా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ఎన్నికల ప్రచారానికి వచ్చిన పాయం వెంకటేశ్వర్లు గారిని కోరడంతో తాము గెలిచినంక రహదారి సౌకర్యం కల్పిస్తానని మాట ఇచ్చిన విధంగా నేడు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో బిటి రోడ్డు మంజూరు చేయడంపై ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాలమహానాడు మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయండి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఎ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేఖిస్తు ఈనెల 25న జాతీయ మాల మాహానాడు మహా పాదయాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం మాల మహానాడు పాదయాత్ర కరపత్రంను ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్ర ఈనెల 25న భద్రాచలంలో ప్రారంభమై 27న టేకులపల్లి మండలం సులానగర్ లో ప్రవేశిస్తుందని, మండలంలో ఉన్న ప్రతి గ్రామము నుండి మాలలు అందరూ కలిసి ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల మాల మహానాడు అధ్యక్షులు సుందర్ పాల్, మాజీ ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య , దేవరాజు, తోడేటి యాకోబు, కొట్టే సురేష్, కుమ్మరి కిరణ్, బల్లెం ప్రకాశం, కాలే ప్రసాద్, రాసమళ్ళ నరసయ్య, మీసాల ఆదాము , బల్లెం పుష్పరాజ్, గారే పృద్వి , పల్లి అశోక్, ఊళ్ళోజీ ఉదయ్, కోప్పుల లక్ష్మిప్రసాద్, కర్లపూడి సునీల్, కొప్పుల సురేష్ బాబు, గుంటి భాస్కర్, దమళ్ళ చెన్నయ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు జ్యూస్ బాక్స్‌లు పంపిణీ



**టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్)-** మండలంలోని కోయగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత ఆశ్రమ పాఠశాలలో హోప్ ఫర్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షులు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బి నేచురల్ జ్యూస్ బాక్స్ లను పంపిణీ గురువారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అమర్ సింగ్, తారాబాయి, బాలరాజు, రమాదేవి, సైదులు, కిషోర్ సింగ్, లక్ష్మీనారాయణ, రాంబాబు, డిప్యూటీ వార్డెన్ నాగేశ్వరరావు, రవికుమార్, బద్రు, హరిదాసు, ఏఎన్ఎం సునీత తదితరులు ఉన్నారు.

## కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తికి నివాళులు అర్పించిన ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఆంధ్రజ్యోతి సీనియర్ జిల్లా పాత్రికేయులు కాల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కాల్లోజి జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా గురువారం కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట ప్రజాప్రెస్ క్లబ్ సభ్యులు దశదిన కార్యక్రమంలో పాల్గొని మృతురాలు జయమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. శీనన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగీర్, సభ్యులు షేక్ ఖాసీం, మేకల ఉపేంద్ర, బొబ్బిలి రాకేష్, నూనె హనుమంతరావు, పాల్గొన్నారు.

## అక్రమంగా భూములను పట్టా చేసుకున్న కమిటీ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యేకి పాయంకు వినతిపత్రం



**మణుగూరు సూర్య( మేజర్ న్యూస్)-** మణుగూరు మండలం రామానుజరం పంచాయతీ పరిధిలోని అటవీ హక్కుల చైర్మన్ బండారి సతీష్ పై చర్య తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకి వినతి పత్రం అందజేసిన బాధితులు. పెద్దపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజనుల పోడు భూములు సర్వే చేస్తున్న క్రమంలో అడవి హక్కుల చైర్మన్ గా ఉన్న కొండాయిగూడెం గ్రామస్తుడు మండారి సతీష్, పెద్దపల్లి గ్రామస్తులు 30 సంవత్సరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తామని ఎకరానికి 1000 రూపాయలు చొప్పున 30 మంది దగ్గర 90,000 వేల రూపాయలు వసూలు చేశాడు అని మా డబ్బులు తీసుకొని మాకు పోడు పట్టాలు చేయకపోగా పైగా మా గ్రామాలలో ఎట్టి జోగయ్య 3.1/2 ఎకరాలు, మడకం పెద్ద సోమయ్య 4 ఎకరాల భూములలో మండారి సతీష్ 7.02 ఎకరాల భూమిని అతని పేరు మీద పట్టా చేయించుకున్నాడు అని అతను గతంలో ఉన్న బిఆర్ఎస్ అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అధికారులతో కుమ్మక్కై దోచుకుని అక్రమంగా మా భూములు పట్టా చేయించుకున్నాడు అని అట్టి పట్టా ద్వారా రైతుబంధు పొందుతున్నాడని మా భూములు నువ్వు ఎందుకు పట్టా చేయించుకుని అని అడగగా మా మీద దౌర్జన్యం చేస్తూమమ్మల్ని బెదిరిస్తున్నాడని అట్టి పట్టాను రద్దుచేసి మండారి సతీష్ మరియు అతనికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన టిడిపి ఇన్చార్జ్ కట్రం స్వామి దొర





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలో ఉన్న పలు బాధిత కుటుంబాలను అశ్వరావుపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర పరామర్శించారు. గురువారం మండల పరిధిలోని అయ్యన్నపాలెం గ్రామంలోని బేతి సోమయ్య భార్య రామలక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే చంద్రుగొండ గ్రామంలోని హమాలీ యూనియన్ నాయకులు కొలిపాక సత్యం ఇటీవల మృతి చెందారు. వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి బెండాలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చీదర శ్రీను అనారోగ్యంతో మృతి చెందాడు వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గానుగపాడు గ్రామంలో ఉగ్గం భీమయ్య, అద్దం చంటి, చెవుల పాపయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వారాధి సత్యనారాయణ, కొదుమూరి సత్యనారాయణ, విజయలక్ష్మి, చాపలమడుగు వెంకటేశ్వర్లు, కిలారి ప్రసాద్, సున్నం శోభన్, వర్స వీరభద్రం, కృష్ణార్జునరావ్, చెరుకూరి కిరణ్, పొడియం శేఖర్, చెవుల చిట్టి, పద్దం వెంకటి, కుంజా వెంకటేశ్వర్లు, లాల్ మహమ్మద్, చెరుకూరి చంద్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో విస్తృతంగా భా.జ.పా.సభ్యత్వ నమోదు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** భారతీయ జనతాపార్టి సభ్యత్వ నమోదు ఇల్లెందు నియోజకవర్గం లో విస్తృతంగా జరుగుతుంది. ముఖ్య అధిదిగా , నర్సంపేట నియోజకవర్గ శాసనసభకు పోటిచేసిన పుల్లారావు కార్యకర్తలను కార్యోనుముకులను చేస్తూ సభ్యత నమోదు ముమ్మరంరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్రమోదీ నేడు ప్రపంచనాయకుడుగా గుర్తింపబడి భారత్ ను విశ్వగురుగా నిలబెట్టారని, అగ్రగామి దేశంగా నేడు అవతిరించినదని దీని వెనుక అకుంటిత దీక్షతో దేశవ్యాపితంగా పనిచేస్తున్న కోట్లాది కార్యకర్తల అంకితభావమేనని అన్నారు. సామాన్యుడు సైతం ప్రధాని కాగలిగే అవకాశం ఒక్క భా.జ పా లోనే సాధ్యమని, భా.జ.పా.పూర్తిగా కార్యకర్తల పార్టి అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తన వాద్గానాలు అమలుచేయలేక, ప్రజలను ప్రక్కతోవ పట్టించటానికే హైడ్రా అనే కొత్త డ్రామాకు తెరలేపిందన్నారు. ఎన్నికల వాద్గానాలలో ఏఒకటి అమలు చేయలేక పోయిందని, రుణమాపిలో రైతులను దగా చేషిందని అన్నారు. నిరుద్యోగ భృతి ఊసే మరిచి యువతను మోసం చేసిందని అన్నారు. భా.జ.ప.పాలిత రాష్ట్రాలు అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ది చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కన్వీనర్ నాల్ల సోమసుందర్, నియోజకవర్గ కన్వీనర్ గోపికృష్ణ, భూక్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కల్లోజి జయమ్మ ధన్యజీవి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )-** తన పిల్లలను సమాజంపట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దిన కల్లోజి జయమ్మ ధన్యజీవి అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీనియర్ పాత్రికేయులు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కల్లోజి జయమ్మ సంస్మరణ సభ గురువారం వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురంలో జరిగింది. సభకు హాజరైన కూనంనేని తొలుత జయమ్మ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించినవారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, నేరెళ్ల రమేష్, మద్దెల శివకుమార్ తదితరులు వున్నారు.

# లైంగిక దాడి ఘటనలో మైనర్ బాలిక మృతి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఈనెల 20న లైంగిక దాడికి గురై చికిత్స పొందుతున్న ఓ మైనర్ బాలిక మృతి చెందింది. ఈ ఘటన గురువారం తిరుమలాయపాలెం మండలంలో వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక (17)ను మహబూబాబాద్ జిల్లా మరిపేడ మండలం తానంచెర్ల గ్రామానికి చెందిన మరో మైనర్ బాలుడు మాతంగి విష్ణువర్ధన్ కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఈ క్రమంలో తానంచెర్ల గ్రామంలో ఈనెల 20న తన స్నేహితురాలి వివాహం ఉండగా ఆ బాలిక 19న అక్కడకు వెళ్లింది. పెళ్లి అనంతరం డీజే ఊరేగింపులో విష్ణువర్ధన్ ఆ బాలికతో ఘర్షణ పడి కొట్టి బలవంతంగా బైక్ పై తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. దీంతో ఆ బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో రెండు రోజుల వరకు అక్కడే ఉండి 22న సొంత గ్రామానికి వచ్చింది. ఎవరికీ చెప్పుకోలేక బుధవారం ఉదయం ఇంట్లో గడ్డి మందు తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది. మృతికి ముందు బాధిత బాలిక అసలు విషయం తల్లిదండ్రులకు చెప్పింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కూచిపూడి జగదీశ్ తెలిపారు.

## చింతలతండాలో చోరీ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి అక్టోబర్ (24): కారేపల్లి మండలం చింతలతండాలో గురువారం చోరీ జరిగింది. చింతల తండాకు చెందిన భూక్య బుజ్జి కుటుంబ సభ్యులు కూలి పనులకు వెళ్లారు. ఇదే అదునుగా కొందరు బుజ్జి ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో కి ప్రవేశించారు. ఇంట్లోని బీరువా తాళ్లాలు అందులో ఉన్న రెండు తులాల బంగారం వస్తువు లను ఎత్తుకెళ్ళారు. దీనికి సంబ ంధించి బాధితురాలి కారేపల్లి పో లీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది.

## నూతన ఎంపీడీవో, ఎంఈఓ లను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**





నూతనంగా బా ధ్యతలు చేపట్టిన ఎపీడీవో రురా వత్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య లను గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిశాలు వాలతో సన్మానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలుఅందించే పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాల నివిజ్ఞప్తి చేశారు. రాజకీ యాలకు అతీతంగా ప్రజలకు సహాయ అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, రైతు సమన్వయ సమితిమాజీ అధ్యక్షులు వేమూరి ప్రసాద్, మండల నాయ కులు కాకాని శ్రీనివాస రావు, కొన కంచి నాగరాజు, పారా ప్రసాద్ ,ఇటికాల శ్రీనివాసరావు మాజీ సర్పంచ్‌లు కొమ్మినేని ఉపేందర్, జెర్రిపోతుల రవీంద్ర, నాయకులు యంగల కనకయ్య, గద్దల రవీంద్రబాబు, బెజవాడ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప యూనిఫాం పంపిణీ

**-ఏకరూప దుస్తులు అందరిలో ఐక్యమత్యం వస్తుంది**

**-పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందిగామ ఆనంద్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మంగా పురం తండా ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు గురువారం ఏకరూప యూనిఫాం ను పంపిణీ చేశారు. మొత్తం 40 మంది విద్యార్థులకు రెండు జత ల ను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందిగామ ఆనంద్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులు అందరిలో ఐక్యమత్యం వస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్య ను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ బడిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల యాజమాన్యం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## 26న బహిరంగ వేలం పాట

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

నగరంలోని సుగ్గాలవారి తోట అన్నపూర్ణంబ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం లో కొబ్బరి కాయలు అమ్ముకునేందుకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు పూజా సామాగ్రి అమ్ముకునేందుకు గాను ఒక సంవత్సరం అనగా 29-10-2024 నుండి 28-10-2025 వరకు లీజుకు ఇచ్చేందుకు ఈ నెల 26న శనివారం ఉదయం 11:'30 గంటలకు దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం నిర్వ హిస్తున్న ట్లు ఈ ఓ తెలిపారు. ఈ వేలం పాటకు డిపాజిట్ రూ. 15000/మాత్రమే అన్నారు. ఈ డిపాజిట్ ను నగదు రూపంలో చెల్లించి పాట లో పాల్గొనవచ్చని చెప్పారు. బకాయీదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులన్నారు. మిగిలిన షరతుల వివరాలు ఆలయంలో సంప్రదించాలన్నారు. ఈ వేలం పాటను వాయిదా వేసేందుకు, రద్దు చేసేందుకు లేదా నిలుపుదల చేసేందుకు దేవస్థానం వారికి అధికారం ఉండన్నారు

## మూడు ఇసుక ట్రాక్టర్ల సీజ్

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ. మురళీ ఉత్తర్వుల ప్రకారంగా కే. సైదయ్య, హెడ్ కానిస్టేబుల్ తన సిబ్బందితో కలిసి బానాపురం గ్రామం ముందు గల హెచ్ పి పెట్రోల్ బంకు దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దమండవ గ్రామం పక్కన గల మున్నేరు నదిలో నుండి ఇసుకను అక్రమంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

## అన్న ప్రసాద (బిక్ష ) కార్యక్రమాన్ని ప్రారంభించిన సత్తుపల్లి సిఐ కిరణ్ కుమార్

**- 50 రోజులపాటు స్వాములకు ఉచిత అన్న ప్రసాద (బిక్ష) వితరణ చేసిన సీ ఐ కిరణ్**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



శ్రీ హరి హరాత్మజా అయ్యప్ప స్వామి దేవాలయంలో అక్టోబర్ 24 గురువారం నుంచి 50 రోజులపాటు స్వాములకు ఉచిత అన్న ప్రసాద (బిక్ష) వితరణ ప్రారంభించబడింది. గురువారం 450 మంది స్వాములకు శ్రీ మరిడి చంద్రమోహన్ రజని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం (బిక్ష) కార్యక్రమం ప్రారంభానికి సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ వారి శ్రీమతి గీత ముఖ్య అతిధులుగా పాల్గొని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాదం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు , ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, వందనపు సత్యనారాయణ, రావి నాగేశ్వరరావు, భీమిశెట్టి శ్రీనివాసరావు, గుడిపెట్ల సోమేశ్వర రావు, పోలిశెట్టి శ్రీ శివకుమార్, దురిశేటి శ్రీనివాస రావు, నాగుబండి భాస్కరరావు పాల్గొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు మాలాధారులకు వడ్డన సేవలందించారు.

## తెలంగాణ ఉద్యమకారులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించాలి:-గౌరవరపు డేవిడ్ రాజు



**వైరా.సూర్యమేజర్ న్యూస్:-**

వైరాలో గురువారం తెలంగాణ ఉద్యమ కారుల సంఘం (టీ యు యస్) నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆ సంఘం నాయకుడు గౌరవరపు డేవిడ్ రాజు మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలో 2021 నుండి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తెలంగాణ వచ్చేవరకు పోరాడామని చెప్పారు పోలీసు నిర్బంధాలను ఎదుర్కొంటూ తెలంగాణ సాధన కోసం పనిచేశామని నాటి ఉద్యమ స్మృతులను వివరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన 10 ఏళ్ల కాలంలో తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదని, తెలంగాణ ఉద్యమం వల్ల నిర్బంధాలు,పోలీసు కేసులు, జైలు జీవితాలను గడిపామని, ఆర్థికంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలని, అదేవిధంగా నెలకు 25 వేలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు యస్ కే. పాషా, కంకణాల అర్జున్ రావు, పూర్ణ కంటి రామారావు, ఓర్సు శ్రీనివాసరావు, సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్, మిట్టపల్లి రాఘవరావు, ఎస్ కె. లాల్ మియా, ఎలదండి బాబు, కుదురుపాక దరగయ్య, మోదుగు ఆశీర్వాదం, నల్లగట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2 లోపు కళాశాల వసతి గృహాలకు ఫర్నిచర్ ఇతరత్రా సరఫరాకు టెండర్లు దాఖలు చేయాలి.....

**- ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నవంబర్ 2 లోపు ఖమ్మం జిల్లాలో ఉన్న 11 కళాశాల వసతి గృహాలకు డైనింగ్ టేబుల్స్, డైనింగ్ బెంచీలు, మైక్ సెట్స్, ప్రెషర్ కుకర్స్, అల్మారాలు, వెట్ గ్రైండర్స్ సరఫరాకు ఆసక్తి గల టెండర్ దారులు సీల్డ్ టెండర్లు దాఖలు చేయాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల టెండర్ దారులు టెండర్ ఫారం లను ఉప సంచాలకుల వారి కార్యాలయం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఖమ్మం నుంచి అక్టోబర్ 25 నుంచి నవ ంబర్ 2 వరకు కార్యాలయ పని వేళలో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రుసుము చెల్లించి పొందాలని అన్నారు. సీల్డ్ టెండర్లను నవంబర్ 2 సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని, టెండర్లు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ భద్రాచలం సమక్షంలో నవంబర్ 4న మధ్యాహ్నం 12 గంటలకు తెరుస్తారని, పూర్తి వివరాలకు 9440640070, 94419 08672 ఫోన్ నెంబర్లకు ఉప సంచాలకుల కార్యాలయం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం వారి కార్యాలయ పనివేళల్లో సంప్రది ంచాలని ప్రాజెక్ట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి.

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**



బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మీనవోలు గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు కంచికచర్ల గ్రామానికి చెందిన వేముల దుర్గారావు. మీనవోలు గ్రామం వద్ద బైకు అదుపుతప్పి మృతి చెందాడు. మధిర నుండి కంచికచర్ల వైపు టు వీలర్ పై వెళుతున్నాడు. మృతి చెందిన వ్యక్తి మటన్ షాపు వ్యాపారం,భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు .కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మైనర్ పై అత్యాచారయత్నం చేసిన సీఐను కఠినంగా శిక్షించాలి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి అక్టోబర్ (24): మైనర్ బాలికపై అత్యాచారయత్నంకు పాల్పడిన ఖాజీపేట సీఐ రవికుమార్ ను కఠినంగా శిక్షించాలని ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రక్షించాల్సిన పోలీసే కాటేయాలని చూడటం చూస్తుంటే మహిళల రక్షణ ఎలా అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అత్యాచారయత్నంచేసిన సీఐ ని విధుల నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. బాధిత మైనర్‌కు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మానవతా దృక్పథంతో పదివేల రూపాయల చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మానవతా దృక్పథంతో సొంత ఊరు వెళ్తున్న దాసరి రమాదేవి అనే మహిళకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదివేల రూపాయలు చెక్కును అందజేశారు. మతిస్థిమితం నుంచి కోలుకున్న దాసరి రమాదేవి, తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులతో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ను కలిశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా పొంగులూరు గ్రామానికి చెందిన 35 సంవత్సరాల వయసు గల దాసరి రమాదేవి మతిస్థిమితం లేకుండా పెద్దగోపతి గ్రామంలో తిరుగుతుండగా, పోలీసు వారు అన్నం ఫౌండేషన్ కు ఆమెను అప్పగించగా, గత రెండున్నర సంవత్సరాలుగా బాగోగులు చూస్తూ చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం కోలుకొని కుటుంబ సభ్యుల వివరాలు తెలుపగా, కుటుంబ సభ్యులను సంప్రదించి ఇప్పుడు సొంత ఇంటికి తీసుకు వెళుతున్నారని అన్నం ఫౌండేషన్ స్థాపకులు అన్నం శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు వివరించారు.దాసరి రమాదేవి తల్లి దాసరి కుమా రితో మాట్లాడి కుటుంబం నేపథ్యం వివరాలను తెలుసు కున్న జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల చెక్కును అందజేశారు.



మతి స్థిమితం కోల్పోయిన సమయంలో చికిత్స అందించి, మా కుటుంబ సభ్యులతో నన్ను చేర్చిన అన్నం ఫౌండేషన్ కు, మానవతా దృక్పథంతో సహకారం అందించిన జిల్లా కలెక్టర్ కు దాసరి రమాదేవి, ఆమె కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అన్నం ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నం శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# హమాలీలకు కూలి రేట్లు పెంచాలి

### -హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, - టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకన్న

**సత్తుపల్లి -మేజర్ సూర్య న్యూస్:**




హమాలీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని, హమాలీల సంక్షేమం కొరకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న, జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన జనరల్ వాడికి అధ్యక్షత వై సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ హమాలీ కార్మికులు ఎండనక వాహనానక నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని వారికి శ్రమ తగ్గ ఫలితం అందించడం లేదని ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం కూడా లేకుండా పోతుందని వారు అన్నారు. ఈరోజు రాష్ట్ర నిత్య వసరాలధరల చూస్తే ఆకాశాన్ని తాగుతున్నాయని హమాలి కూలి రేట్లు మాత్రం పెరగటం లేదని దీనివలన కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని చాలీచాలని ఆకలితో అలమటిస్తున్నారని వారు అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి కూలి రేట్లు పెంచాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పనులు చేసే సమయంలో ప్రమాదాలు జరిగిన ఎడల వ్యాపారస్తుల నుంచి, ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం ఇచ్చే విధంగా కృషి చేయాలని యువర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధారావత్ శ్రీనివాస్, బట్ట ఎంకన్న, సాంబయ్య, దారావత్ వెంకటేశ్వరరావు,మారేశ్వర రావు, సిహెచ్ రాధాకృష్ణ, శ్రీనివాసరావు,, ఆర్ సత్యనారాయణ, చింతం కృష్ణ, వాసం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు......

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

### -172 సీట్లకు గాను గురువారం నాటికి 53 సీట్లు ఖాళీ.. అదనపు కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గురువారం నాటికి 172 సీట్లలో 119 సీట్లు భర్తీ కాగా, 53 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ & డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ttps://iti.telang ana.gov.in ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా బొర్రా వెంకటేశ్వర్లు ఎన్నిక

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా బొర్రా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మిద్దె స్వామి, కోశాధికారిగా అన్నపరెడ్డి లక్ష్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ఆవరణంలో జరిగిన సవావేశంలో అభివృద్ధి నిర్వహణ కోసం గ్రామస్తులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామస్తులు కార్యవర్గ సభ్యులుగా బొర్రా కనకారావు, పంతంగి వెంకటేశ్వరావు, చిలక బత్తుల చెన్నారావు, మల్లెల శ్రీనివాసరావు,బండి వెంకటేశ్వర్లు,బొర్రా నరసింహారావు, గోదా శ్రీనివాసరావు, చిపి వెంకటేశ్వర్లు, కంటే సాయి, చలమాల రాజకుమార్, ఎన్వికె ప్రసాద్, వేముల రవికుమార్, చీపి పెద్ద వెంకటేశ్వర్లు,వేముల బాబురావు, మారిని వెంకటేశ్వరావు, నాయుడు గోవర్ధన్, ఆ చంటి శ్రీనివాసరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మద్దెల రమేష్, సింగిశాల వెంకటేశ్వరరావు, పెద్ద గౌడ్ వంగా కృష్ణ, వంగా చెన్నారావు, వంగా సత్యనారాయణ, వంగ అశోక్, గుంజ శ్రీనివాసరావు, తేజవత్ బిక్కు, తేజ వత్ తావు, తేజవత్ సుక్కు, షేక్ అబ్దుల్ లతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తామని నూతన కమిటీ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చలమాల విచిత్రావు, వెలివల పుల్లయ్య, మల్లెల రాజా, పొట్లపల్లి కృష్ణ, వంగ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్నంలో ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత కేసిఆర్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సత్తుపల్లిలో రాజీవ్ నగర్ కాలనీ నిర్మించడం జరిగిందని అదేవిధంగా సత్తుపల్లి పట్నంలో అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా పేదలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ డిమాండ్ చేశారు .సత్తుపల్లి లో ఎన్టీఆర్ కాలనీలో పాలకుర్తి వీరయ్య అధ్యక్షతన జరిగిన బి కే యం యు జనరల్ బాడీ సమావేశంలో దండు ఆదినారాయణ మాట్లాడుతూ పేదలు గత 15 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని ఏ ఒక్కరికి ఇళ్ల స్థలాలు రాకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఇబ్బందులు పాలు చేసిందని డబల్ బెడ్ రూమ్ పేరుతో అతి కొద్ది మందికి ఇల్లు ఇచ్చి వేలాది మందికి మొండి చేయి చూపిందని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించారు పేదలందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అదేవిధంగా భూములైనటువంటి పేదలకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా సంవత్సరానికి 12,000 వెంటనే ఇవ్వాలని ఎన్టీఆర్ కాలనీ వెంగళరావు నగర్ సింగరేణి కారణంగా నష్టపోయినటువంటి ఇళ్లకు కొత్త ఇల్లు నిర్మించేందుకు సింగరేణి సంస్థను ఒప్పించి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు పరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు సత్తుపల్లి మండల కార్యదర్శి పాలకుర్తి వీరయ్య మహిళా సమాఖ్య డివిజన్ అధ్యక్షులు ఎస్కే రంజాన్ బి యువజన సమాఖ్య నాయకులు ఎస్కే హమీద్ బి అజయ్ హేయ్ ష రమేష్ పర్సా శీను సత్యవతి తహరా నాగమణి మహేశ్వరి చెన్నమ్మ రాంబాబు సత్యనారాయణ లక్ష్మి రాము రమణ వెంకటేశ్వరరావు సతీష్ పుష్పత్తి తదితరులు పాల్గొన్నారు

# నగరపాలక సంస్థ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి...





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-శాస్త్రీయ విధానం ప్రకారం డివిజన్లకు పారిశుధ్య సిబ్బంది కేటాయింపు**
**-కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలి**
**-కార్పోరేషన్ లో కొత్తగా ఒక అక్రమ నిర్మాణం జరిగినా అత్యంత కఠిన చర్యలు**
**-పన్ను వసూళ్ల అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలి**
**-మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో అధికారులు విధులను సమర్ధవ ంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ లో నగరపాలక సంస్థ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, డ్రైయిన్ల మరమ్మత్తు పనుల గుర్తింపు, పారిశుధ్య కార్మికుల హాజరు, అక్రమ నిర్మాణాల సర్వే, వాణిజ్య భవనాల పన్ను అసెస్మెంట్, పన్ను వసూలు వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్షిస్తూ నగరంలో డివిజన్ వారీగా కేటాయించిన పారిశుధ్య సిబ్బంది, ఎక్కువగా పారిశుధ్య ఇబ్బందులు వచ్చే డివిజన్, చెత్త తరలింపు చర్యలు మొదలగు వివరాలను తెలుసుకున్నారు. నగరంలో చాలా వరకు పారిశుధ్య సిబ్బంది లెక్కలు తప్పుగా నమోదవుతున్నాయని, క్షేత్ర స్థాయిలో పద్ధతి మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి డివిజన్ కు కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయి తనిఖీ సమయంలో తప్పనిసరిగా ఉండాలని, వారి హాజరు 95 శాతం పైగా ఉండాలని కలెక్టర్ అన్నారు. పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించాలని, పారిశుధ్య ప్రణాళిక పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటికి చెత్త బండి ఎప్పుడు వస్తుంది అనే షెడ్యూల్ తయారు చేయాలని, పారిశుధ్య సమస్యల కోసం సంప్రదించేందుకు మున్సిపల్ కార్యాల యంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ తో ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సానుకూలంగా, మర్యాదతో స్పందించే విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి నెల రోజులలో పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేయాలని అన్నారు. నగరం నగరపాలక సంస్థ పరిధిలో జ్యూస్ షాపులు, హొటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను, హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో 20 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రజల్లో అవగాహన తేవాల ని, నిబంధనల మేరకు ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేపట్టా లని అన్నారు. పారిశుధ్య సిబ్బందికి అవస రమైన పరికరాలు అందించాలని, వారి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది, ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తే పారిశుధ్య నిర్వహణ మెరుగవు తుందని అన్నారు.టౌన్ ప్లానింగ్ విభాగంపై కలెక్టర్ సమీక్షిస్తూ, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల సర్వే చేపట్టాలని, పునాదుల దశ, స్లాబ్ దశ, నిర్మాణం పూర్తయిన అక్రమ నిర్మాణాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న అక్రమ నిర్మా ణాలను వెంటనే తొలగించాలని, అక్కడ అక్రమ నిర్మాణాలు తొలగి ంచినట్లు డిస్ప్లే చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లు, కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ చేయాలని, ప్రభుత్వ నిర్మాణ పనులకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు చేయవద్దని అన్నారు. రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, ముందుగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీ, హోర్డింగ్ బోర్డుల ముద్రణ వ్యాపారులకు కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎక్కడ బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ప్రదర్శించడానికి వీలులేదని స్పష్టమైన ఆదేశాలు అంది ంచాలని కలెక్టర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం మానవత్వంతో పని చేయాలని, ఎక్కడ నోటీసులు ఇవ్వకు ండా ఎటువంటి కూల్చివేతలకు పాల్పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.



అక్రమ నిర్మాణాల గుర్తింపు విష యంలో ఎటువంటి అవకత వకలకు పాల్పడవద్దని అన్నారు. అక్రమ భారీ నిర్మాణాలు నిర్మించే సమయంలో ఆపకుండా ఏం చేస్తున్నారని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ పరిధిలో మరో అక్రమ కట్టడం జరిగితే సిబ్బంది పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి ఒత్తిడులకు లొంగవద్దని అన్నారు. రెవెన్యూ వసూళ్లపై కలెక్టర్ సమీక్షిస్తూ అక్రమ హోర్డింగులు, ఫ్లెక్సీలపై భారీగా ఫైన్ విధించాలని కలెక్టర్ తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో వసూళ్లు చేస్తున్న ఆస్తి పన్ను విలువ అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పోరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరా బిల్లులను ఎప్పటికప్పుడు వసూలు చేయాలని, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయకపోతే తీసుకునే చర్యలను వివరించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, మునిసిపల్ ఇఇ క్రిష్ణలాల్, ఏ.సి.పి. వసుంధర, పర్యవేక్షకులు విజయానంద్, శానిటరీ సూపర్వైజర్ సాంబ య్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, సి సెక్షన్ పర్యవేక్షకులు కె. శ్రీనివాస రావు, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, అకౌంట్స్, మెప్మా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి**
**-పాలలో కొవ్వు శాతం పెంచేందుకు, వ్యాపార మెలకువలపై వచ్చే వారం పాడి రైతులకు శిక్షణ అందించాలి**
**-ఇందిరా మహిళా డైరీని సందర్శించి పాల అమ్మకాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్**







**ఖమ్మం/ఎర్రుపాలెం, మేజర్ సూర్య న్యూస్:**

ఇందిరా మహిళా డైరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డైరీని సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై, రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు, లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం, పాల రవాణా ఎలా జరుగుతుంది, లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు, పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, డైరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు. పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని, ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని, సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు. పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను, పాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని, అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీచర్ల భర్తీ జరిగిందని, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె. వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, మహిళా పాడి రైతులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాలు పెంచాలి

## – కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్ , సూర్య (మేజర్ న్యూస్) –** విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు వందశాతం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచిం చారు. గురువారం కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అయన మాటా డారు. విద్యార్థులకు అధునాతన పద్ధతిలో విద్యా సామర్థ్యాలు పెంచేందుకు ప్రణాళికలు రూపొందించుకొని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ప్రధానోపాధ్యా యులు, మండ ల విద్యాధికారులు తగిన్ ప్రణాళికలు రచించుకుని, వాటిని సమర్థవ ంతంగా అమలుపరచాలన్నారు. పాఠశాల మౌలిక వసతులపై పూర్తి దృష్టి పెట్టామని దీనికోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిధులు విడుదల చేశామని, వీటిని పాఠశాల పరిశుభ్రత, దానికి సంబంధించిన సామాన్లు కొనుగోలుకు మాత్రమే వినియోగించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ పనులను పాఠశాలలో నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షల గురించి చివరి రెండు నెలల్లో ప్రణాళికలు రచించడం కాకుండా మొదటి ను ండే ప్రణాళిక బద్ధంగా పిల్లలను చదివించి పరీ క్షలకు సమాయత్తం చేయటం ద్వారానే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. పాఠశా లల్లో ఔషధ మొక్కలు, అలాగే అవసర మైనటువంటి ఇతర మొక్కలను ఏర్పాటు చేయ టానికి ప్రధానోపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో త్వరలో పాఠశాల వ్యవసాయం అనే కార్యక్రమా న్ని కూడా తీసుకుంటామని దానికి ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు అందరూ సహకరిం చాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు ఇంటి వద్ద రాత పనిని ప్రోత్సహించేందుకు వారికి నోటు పుస్తకాలను అందిస్తున్నామని ఈ నోటు పుస్తకాలు ఏ విధంగా ఉపయోగించాలనే అంశం మీద జిల్లా రిసోర్స్ గ్రూప్ పని చేసిందని చెప్పారు. ఆ నోట్ పుస్తకాలను సమర్థవంతంగా వినియోగింప చేయటం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారుల బాధ్యత అని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆయా తరగతికి సంబంధించిన మౌలిక భాష, మిడత సామర్థ్యాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహించారని తెలిపారు. జిల్లాలో మౌలిక భాష, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి ఫలితాలు సాధించాలని అందుకు అవసరమైనటువంటి సహాయ సహకారాలు జిల్లా నుండి అప్పనసరిగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, ప్రభుత్వ పరిష్కల సహాయ కమిషనర్ మాధవ రావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజశేఖర్, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడే సింగరేణియులకు దీపావళి బోనస్ పంపిణి

## –కార్మికుల ఖాతాలో జమ కానున్నరూ.93,750 లు

## – ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి సంస్థ ద్వారా ఉద్యోగులకు ఇచ్చేదీపావళి బోనస్ పి.ఎల్. ఆర్.ఎస్.(ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ శుక్రవారం సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు, అలాగే ఉద్యోగుల ఖాతాలో శుక్రవారం సాయంత్రం లోపు వేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల బోర్డు చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలియజేశా రు. ఈ సందర్భంగా వారిని హైదరాబాద్ లో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కాం ఎల్లి సమ్మయ్య, జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరా వు, మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఆర్ జి త్రీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర మధుకర్ రెడ్డి, ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి నాగేశ్వరరావు, వారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. దీని కోసం సింగరేణి సంస్థ రూ 358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి బోనస్ చెల్లిం పుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ పర్సనల్, ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు చెల్లించనున్నారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

# ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి అక్టోబర్ (24):ఎక్సైజ్ దాడులలో పట్టుపడిన వాహనాల వేలంను కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని సింగరేణి ఎక్సైజ్ కార్యా లయంలో గురువారం నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్ని టెండెంట్ వేణుగోపాలరెడ్డి సమక్షంలో రెండు ద్విచక్రవాహనాలకు అధికారులు పాటలు నిర్వహించారు. ఒకోక్క వాహనం విలువను రూ.20 వేలు నిర్ణయిస్తూ వేలం వేయగా ఒక వాహనంకు మాత్రమే ముగ్గురు పోటీలు పడ్డారు. రూ.42 వేలకు ఒకరు దక్కించుకున్నారు. మరో వాహనంను కొనుగోలు ఎవరు అసక్తి చూపలేదు. ఈ వేలంపాటలో సింగరేణి ఎక్సైజ్ సీఐ ప్రశాంతి, ఎస్సై వసంతలక్ష్మి, సిబ్బంది బీ.రాములు, వెంకటేశ్వర్లు, విజయ్, మదార్‌సాహెబ్, జాన్‌పాషా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం

## –ఉత్తమ పంపు అపరేటర్లకు ప్రశంస పత్రాలు అందచేత



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి అక్టోబర్ (24): మంచినీటి సరఫరా సహాయకుల శిక్షణ శిబిరం నాల్గు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా శిబిరం గురువారం ముగిసింది. ఈసందర్భంగా ఉత్తమ సేవలందించిన పంపు ఆపరేటర్లకు జిల్లా అధికారుల చేతుల మీదిగా ప్రశంస పత్రాలు అందజేశారు. మంచి నీటి సరఫరాలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, సురక్షిత నీటి సరఫరా ఆపరేటర్లకు శిక్షణా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వాణిశ్రీ, డీఈ నర్సింహరావు, ఎంపీడీవో సురేందర్, సూపర్నిటెండెంట్ రమేష్, ఏఈ నరేంద్రరావు, గ్రిడ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# జనరల్ మజ్దూర్లకు పంపు ఆపరేటర్ ప్రమోషన్ కల్పించాలి - సిఐటియు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెంను ఏరియాలోని రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంటులో జన రల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న వారు పంప్ ఆపరేటర్ యాక్టింగ్ చేసే వారికి ప్రమోషన్ కల్పించాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు కి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తగూ డెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ వినతి పత్రం సమర్పిం చారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ సివిల్ డిపార్ట్మెంట్స్ గైడ్లైన్స్ ప్రకారం పంప్ ఆపరేటర్ ప్రమోషన్స్ భర్తీ చేసే విధానం వాల్వ్ ఆపరేటర్ గా పనిచేస్తున్న వారికి పంపు ఆపరేటర్ ఖాళీలలో భర్తీ చేయాలని, జనరల్ మల్దురుగా పనిచేస్తున్న వారు వాల్వ్ ఆపరేటర్ యాక్టింగ్ చేయాలని "గైడ్లైన్స్" నిబంధనలో ఉందని తెలిపారు. ఇంద వల్ల జనరల్ మజ్దూర్ గా ఉండి పంప్ ఆపరేటర్ యాక్టింగ్ చేసే వారికి ప్రమోషన్ అర్హతను కోల్పోతున్నారన్నారు. దీనివల్ల పంప్ ఆపరేటర్ ప్రమోషన్ రాక ఇటు వాల్వ్ ఆపరేటర్ ప్రమోషన్ రాక రెం డు విధాలుగా నష్టపోతున్నారని వినతి పత్రంలో తెలిపామన్నారు. వీరికి నష్టం జరగకుండా యాక్టింగ్ ప్రతిపాదికన ప్రమోషన్ కల్పిం చాలని కోరారు. గతంలో కూడా ఈ పద్ధతిని చేశామని ఇందువల్ల వారికి న్యాయం జరిగిందని, ఈ సంవత్సరం ఖాళీలను భర్తీ చేయడ ంలో జనరల్ మజార్లకు నష్టం జరగకుండా ప్రమోషన్ కల్పించాలని కోరారు.సమస్యపై జనరల్ మేనేజర్ శాలెం రాజు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పివి లక్ష్మీనారాయణ, శ్రీపాల్ రెడ్డి , ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పరిశీలన




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పరిశీలనకు న్యాక్ బృందం వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు సంవత్సరాలకి ఒక మారు సందర్శించే న్యాక్ బృందం లో డా. పురుషోత్తం నాయక్ చైర్ పర్సన్ గా, డా. చంద్రి కాలయం మెంబర్ కోఆర్డినేటర్ గా, డా. జోసెఫ్ మెంబర్ గా కళాశాల విద్యా కమీషనర్ ఆఫీస్ నుండి జేడీ రాజేంద్ర సింగ్ ఈ కళాశాలను సందర్శించి కళాశాల అన్ని విభాగాలను పరిశీలించడం జరిగింది. 2018 నుండి 2023 వరకు జరిగిన అభివృద్ధిని మౌలిక వసతులను పరిశీలించి సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు విద్యార్థులతో తల్లిదండ్రులతో, పూర్వ విద్యార్థులతో, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం అవడం జరిగింది. వీరిని కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ రాకేష్ శ్రీరామ న్యాక్ బృందాన్ని సమన్వయపరచగా వారు అన్ని విభాగాలను సందర్శించారు. కళాశాల వసతులపై న్యాక్ బృంద సభ్యులు సంతృప్తిని వ్యక్తపరిచారని ప్రిన్సిపల్ తెలిపారు..

# ఎరువులు, పురుగు మందుల షాపుల తనిఖీలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** ఎరువులు, పురుగు మందులు నిల్వలను ఫెర్టిలైజర్ ఇన్వెట్నరీ వెరిఫికేషన్ సిస్టం యాప్ లో వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేసారు. పెనుబల్లి మండలంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దనసరి పుల్లయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పలు పురుగు మందులు, ఎరువుల షాపులను గురువారం తనిఖీ చేశారు. డిజిటల్ క్రాఫ్ట్ సర్వే యాప్ లో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న సిరిపురంలో గురుదక్షిణా భవన ప్రారంభం

## – పూర్వ విద్యార్థి సంఘ సమ్మేళనం

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



అక్టోబర్ 26న మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో అలనాటి గురువుల స్మృతిగా నిర్మించిన పూర్వ విద్యార్థి సంఘ సమ్మేళనం మరియు గురుదక్షిణ భవనాన్ని బడితల్లికి కానుకగా నిర్మించిన నూతన గురుదక్షిణా భవన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా మండలి విశ్రాంత సంయుక్తకార్యదర్శి కర్నాటి రామ్మోహన్రావు గురువారం ప్రకటనలో తెలిపారు. బోనకల్ లోని స్థానిక ధారగాని కృష్ణమూర్తి కాంప్లెక్స్ లో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురుదక్షిణా ప్రారంభ ఆహ్వాన కరపత్రంను ఆయన ఆవిష్కరించారు. ఈ భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్, జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, టీజీ రాష్ట్ర ఆదర్శ పాఠశాలల అదనపు సంచాలకులు శ్రీనివాసచారి, డీఈవో సోమశేఖర శర్మ, అలనాటి గురువులు విశ్రాంత అధ్యాపకులు జలగం భద్రయ్య, పైడిపల్లి సత్యనారాయణ లతో పాటు తదితర ముఖ్యులు పాల్గొన్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది శీలం చెన్నారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బోళ్ల ప్రసాద్, కృష్ణారావు, గుంపుల జయరాజు, గిరిపాల్గొన్నారు.

# తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## – సిపిఎం ఖమ్మంపాడు గ్రామ శాఖ

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో తుఫాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి అధికారుల చేత నష్టం జరగని రైతులకు నష్టపరిహారం అందించడం నష్టం జరిగిన రైతులకు మొండి చేయి చూపించటం దుర్మార్గమని సిపిఎం గ్రామ నాయకులు ఆరోపించారు దీనిని నిరసిస్తూ ఖమ్మంపాడు గ్రామంలోని రైతు వేదిక ఎదుట నిరసన తెలియజేశారు అనంతరం తప్పుడు రిపోర్టులు పంపించిన అధికారులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని అర్హత కలిగిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ఏఈఓ కి అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మందా సైదులు గ్రామ నాయకులు బడిత్య లాలు అంగడాల అమరయ్య వైకుంఠపు వెంకటేశ్వరరావు ములుగు బ్రహ్మచారి కంచం కృష్ణ షేక్ సైదులు దొండపాటి వెంకటరామయ్య మాజీ ఎంపీటీసీ యేసుమని మరియు ఇతర నాయకులు రైతులు పాల్గొన్నారు

# మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "చిన్నారులతో ముచ్చట్లు"

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



అదనపు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మహిళ శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సోనీ ప్రేమ లీన ఆధ్వర్యంలో సత్తుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నారాయణ టెక్నో పాఠశాలలో చిన్నారులతో ముచ్చట్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖంగా ఆడపిల్లల్లో శరీర మార్పులతో పాటు మానసిక ఎదుగుదల పెంపొందించేలా మంచి స్పర్శ-చెడు స్పర్శ అంశంపై తాము ఎలా వ్యవహరించాలి ఎదుటివారి దుర్బుద్ధిని గ్రహించే విషయంపై తర్ఫీదు ఇచ్చారు. మారకద్రవ్యాల వాడకం, ఇంటర్నెట్లో అశ్లీల దృశ్యాలపై పిల్లలు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవి (ఎడ్యుకేషన్ విభాగం), అనిత(హెల్త్ విభాగం), స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖలలో వంట మనుషులకు శిక్షణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు గురువారం ఖమ్మం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ , వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ హాస్టల్స్ నందు పని చేస్తున్న వంట మనుషులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి గుడికందుల.జ్యోతి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విష్ణు వందన హాజరయ్యారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ, హాస్టళ్లలో పనిచేసే వంట సిబ్బంది పాత్ర చాలా ముఖ్యమైందని, పిల్లలకు రుచికరమైన, పరిశుభ్రమైన, భోజనాలను అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. పిల్లలు పట్ల ప్రేమతో మసులుతూ వారికి ఆహార పదార్థాలు అందజేయాలని, ఈ శిక్షణా కార్యక్రమంలో మరిన్ని మెలకువలు నేర్చుకొని విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. డి.బి.సి.డి.ఓ. గుడికందుల జ్యోతి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు సమయానికి వేడివేడి ఆహార పదార్థాలను అందిస్తూ, వారి ఎదుగుదలకు పాటుపడాలని, వంటలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని పరిశుభ్రమైన ఆహార పదార్థాలు పిల్లలకు అందించాలని చెప్పడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విష్ణు వందన మాట్లాడుతూ హాస్టల్స్ నందు ఉండే పిల్లలతో, హాస్టల్స్ సిబ్బంది మంచిగా మసులుకోవాలని వారికి ఏమైనా ఇబ్బందులు వస్తే పై అధికారుల ద్వారా చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ కు తెలియజేయాలని చెప్పడం జరిగింది. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ కు సంబంధించి పలు సూచనలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వంట నిపుణులతో కొన్ని రకాల వంటలు చేపించి, ఏ విధంగా వండాలో అందరికీ చూపించడం జరిగింది. వంట నిపుణుల సలహాలు, సూచనలు, తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బి హాస్టల్ నందు హాజరైన వంట సిబ్బంది చేత మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ బి సి డి వోలు యం.ఈదయ్య, డి.నరసయ్య, ఇన్చార్జి ఏ .ఎస్.డబ్ల్యూ.ఓ. లు. కె.వెంకటేశ్వరరావు, అబ్దుల్ రావుఫ్, వసతి గృహ సంక్షేమ అధికారులు, కోటపాటి రుక్మారావు, యన్.నాగేశ్వరరావు, టీ.స్టాలిన్, ఆర్.రాజ్యలక్ష్మి, నూర్జహాన్ బేగం, అస్త్రపునిషా బేగం, సైదులు, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖలలో పనిచేస్తున్న వంట మనుషులు పాల్గొన్నారు .

# రాష్ట్రంలో న్యాక్ అక్రిడేషన్ పొందిన 147 డిగ్రీ కాలేజీలు

## -నైపుణ్యత తో కూడిన విద్యను అందించటమే లక్ష్యం

## -విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




రాష్ట్రంలో 147 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు న్యాక్ అక్రిడేషన్ ను పొందినట్లు విద్యాశాఖ కమీషనరేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్..డీ.ఎస్.ఆర్. రాజేందర్సింగ్ తెలిపారు. గురువారం మండలం లోని బౌద్ధక్షేత్రం,రామద్యాస ధ్యాన మందిరం ను సందర్శించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ను సందర్శించారు. ఆవరణలో మొక్కను నాటారు. పలు రికార్డులను పరిశీలించారు. ఆధ్యాపకులు, విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...ప్రభుత్వ డిగ్రీ కాలేజీల కు దోస్త్ ద్వారా మంచి స్పందన వచ్చిందని అన్నారు. డిగ్రీ కాలేజీలలో సీట్లు అన్ని భర్తీ అయిన తరువాతనే విద్యార్థులు ప్రవేట్ కు వెళ్తున్నారని అన్నారు. ప్రభుత్వ కాలేజీ లో విద్యతో పాటు. ఉపాది లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు కేసులు పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిగ్రీ తోనే ప్రస్తుతం అన్ని అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని కాలేజీ జాతీయ స్థాయిలోనే టాప్ గా నిలిచిందని అన్నారు. 14 కోట్లకు ఏడుకొండపల్లిలో మోడల్ డిగ్రీ కాలేజీలో హాస్టల్ భవనాలు నిర్మించినట్లు తెలిపారు. త్వరలోనే స్థానిక కాలేజీ కూడా న్యాక్ జాబితాలో చేరుతుందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు విజయతో పాటు పోటీ పరీక్షకు తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. తూ క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో తనిఖీ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలయపాలెం మండల కేంద్రం తో పాటు పిండిప్రోలు గ్రామాలలో ఎరువుల దుకాణాలు ,ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, పీఏసీఎస్ కేంద్రాల్లో గురువారం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీమతి బి సరిత తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ప్రతి డీలర్ తప్పనిసరిగా పి ఓ ఎస్ మిషన్ ద్వారా ఎరువుల అమ్మకం చేపట్టాలన్నారు, దుకాణంలోని లైసెన్స్, బిల్ బుక్, స్టాక్ రిజిస్టర్లు , గోడం లోని స్టాకులు, చెక్ చేశారు ఎరువులు. పి ఓ ఎస్ మిషన్ కు స్టాక్ రిజిస్టర్ కు ట్రాలీ కావాలన్నారు రైతులు ఎరువులు కొను గోలు చేసిన సమయంలో బిల్లులు ఇవ్వాలని, దుకాణాల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో. సీతారామరెడ్డి, ఏఈవోలు ఉన్నారు.

# సేవాలాల్ మేరమ్మ మందిర నిర్మాణానికి రూ 2,15,116 వేలు వితరణ

## – అయ్యప్ప కుమారులు చిక్కుల వెంకటరామారావు బ్రదర్స్‌కు గ్రామస్తులు హర్షం వ్యక్తం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 24 :**



మండల పరిది రాళ్ల బంజరు లక్ష్మీపురం గ్రా మంలో సేవాలాల్ మే రమ్మ తల్లి మందిరం నిర్మించడానికి పసుమర్తి చంద్రరావు స్వగృహంలో సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ మేరమ్మ తల్లి మందిరం నిర్మించడానికి సిహెచ్ అయ్యప్ప కుమారులు స్థలానికి గాను 2,15,116/- రూపాయలు మందిర నిర్మాణం కొరకు తమ వంతు సహాయం చేయటానికి ముందుకు వచ్చారు లక్ష్మీపురం గ్రామం తరపున లిపసుమర్తి చందర్రావు కి సిహెచ్ రమేష్ గారికి సిహెచ్ వెంకటరమణ కి లక్ష్మీపురం గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుగులోతు కృష్ణ గూగుల్ ప్రసాద్ బానోత్ ధర్మ బానోత్ రాంప్రసాద్ ఇస్లావత్ దీప్లా భూక్యా వీర ప్రసాద్ భూక్య కృష్ణ గాల%శీ% వెంకటేశ్వరరావు భూక్యా రవీంద్ర బానోత్ నవీన్ గుగులోతు ప్రసాద్ నునవత్ భద్ర, మాలోత్ హనుమంతు మందపాటి మాధవరెడ్డి అంజి తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యతకు నిదర్శనం సకల ఉద్యోగుల సమారాధన

**-అందరూ పాల్గొని విజయవంతం చేయాలి.**

**-మెడికల్ సువరింటెండెంట్ డాక్టర్ కృపాఉష.**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరగతలపెట్టిన వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని టి జి వి వి పి హాస్పిటల్ మెడికల్ సువరింటెండెంట్ డాక్టర్ కృపాఉష కోరారు. తిరుమలాయపాలెం టీజీ వి వీ పీ హాస్పిటల్ లో గురువారం నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం లో భాగంగా జరప తలపెట్టిన వనసవ ారాధన కార్యక్రమానికి సంబందించిన గోడపత్రిక, కరపత్రాన్ని మెడికల్ సూపరింటెండెట్ కృపాఉష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరుగా జరిగే ఈ కార్యక్రమం లో ప్రతీ ఉద్యిగి పాల్గొని సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పాలని ఆమె ఆకాంక్షించారు. కార్యకమంలో డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ ఎం నాగేశ్వరరావు, డాక్టర్ రాజకుమార్, టీ న్ జి ఓ స్ నాయకులు జడ్ ఎస్ జయపాల్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్, హెడ్ నర్స్ దయ మణి, విజయలక్ష్మి, రాజేశ్వరి, ల్యాబ్ ఇంచార్జ్ వి వీరయ్య, రేడియో గ్రాఫర్ ఎం చంద్రశేఖర్, కొప్పుల దిలీప్, దూప్సింగ్, స్టాఫ్ నర్స్ లు స్వర్ణలత, ఝాన్సీ, ఫార్మాసిస్ట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ ప్రసన్న ధనంజయ జోన్ సోషల్ అవార్డ్స్ పంపిణీ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నగరం లోని గల రంగనాయకుల గుట్ట పై, షిరిడి సాయి మందిరంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ తేలుకుంట్ల ధనంజయ ఆధ్వర్యంలో, రీజన్ 1, జోన్ 3 లకు లక్ష్మీ ప్రసన్న ధనంజయ జోన్ సోషల్ అవార్డ్స్ ప్రధాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు, డిస్ట్రిక్ట్ అడ్వైజర్ బోర్డ్ చైర్మన్,వి.ఎన్ డైమండ్ స్టార్ కడవెండి శ్రీనివాస్ విశిష్ట అతిథిగా సిల్వర్ స్టార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రాయల ఈశ్వరి లు హాజరయ్యారు. 2024వ సంవత్సరం లో వాసవి క్లబ్ ఖమ్మం, వాసవి క్లబ్ రోటరీ నగర్, వాసవి క్లబ్ ఫులిపాటి నగర్ లో సేవలకు, క్లబ్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు, జోన్ చైర్మన్ ధనుంజయ ముఖ్య అతిధి కడవెండి శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డ్స్ పంపిణీ చేయడం జరిగినది. ఎన్ కే. సి.జీ.ఎఫ్ సోమ శేషు, కార్యదర్శివి సి.ఎన్ కే.జి.ఎఫ్ కల్వకుంట్ల హనుమంత రావు, కోశాధికారి వి సి.ఎన్ కే.జి.ఎఫ్ తల్లాడ విజయ్ కుమార్, వాసవి క్లబ్ పులిపాటి నగర్ అధ్యక్షులు వి సి.ఎన్ కే.జి.ఎఫ్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వి సి.ఎన్ కే.జి.ఎఫ్ శ్రీకాంత్ , కోశాధికారి వి సి.ఎన్ కే.జి.ఎఫ్ భద్రయ్య లకు, బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రెటరీ, బెస్ట్ ట్రెజరర్, బెస్ట్ ప్రాజెక్ట్స్ అవార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ వి కే.సి..ఎన్ సిల్వర్జీ.ఎఫ్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి, క్యాబినెట్ ట్రెజరర్ మాశెట్టి వరప్రసాద్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్స్ వి.ఎన్. సిల్వర్ కోదుమూరు జగన్నాథం, వి.ఎన్ కే.జి సి.ఎఫ్ తిరుమల రావు, క్యాబినెట్ ఆఫీసర్స్ వి.ఎన్.పోలా హరినాథ్,వి.ఎన్.కే.సి.జీ.ఎఫ్ బూర్ల పుల్లారావు, వి.ఎన్ కే.జి సి.ఎఫ్ కొత్తా రమేష్, వాసవి క్లబ్ ఖమ్మం మాజీ అధ్యక్షులు వి.ఎన్.బూర్లె లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ ఖమ్మం మాజీ అధ్యక్షులు వి.ఎన్ దేవకి శ్రీనివాసరావు, సహచర జోన్ చైర్మన్ వి.ఎన్ కే.జి సి.ఎఫ్ రామకృష్ణ, వి.ఎన్ కే.జి సి.ఎఫ్, కే.జి సి.ఎఫ్ రామకృష్ణ వి.ఎన్ కే.జి సి.ఎఫ్తేలు కుంట్ల ఓంకార్, వి.ఎన్ తేలుకుంట్ల శ్రీనివాస్,వి.ఎన్ వల్లాల యుగంధర్, వి.ఎన్ ప్రసాద్, వి.ఎన్ కే.జీ.సి.ఎఫ్ వూటూరు లక్ష్మీనరసింహా రావు, కొదుమూరు మోహన్ రావు, గంటవరపు శ్రీనివాస్, సంతోష్ చక్రవర్తి, నాళ్ల భాను, సుగ్గల శ్రీహరి, కందిబండ బిక్షమయ్య, కొదువ ూరి నాగేశ్వర రావు, రాయపూడి ఫణి రాజ్ కుమార్, పాల్గొనినారు.

# కాంగ్రెస్ పార్టీతోనే కులవృత్తులకు ఆదరణ!

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**-సబ్సిడీపై మత్స్య సొసైటీలకు చేప పిల్లలుఅందజేత**

**- మత్స్య కార్మికుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత**

**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100 శాతం సబ్సిడీపై మత్స్య సొసైటీలకు అందజేస్తున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఖమ్మం మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివ ప్రసాద్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు గురువారం కామేపల్లి మండలం పాత లింగాల పెద్ద చెరువులో లాంఛనంగా ప్రారంభించారు. చెరువులో చేప పిల్లలను విడుదల చేసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు ప్రసంగిస్తూ ప్రభుత్వం మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య సొసైటీలు, కార్మికుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే 100 శాతం సబ్సిడీపై నాణ్యమైన చేప పిల్లలను అందజేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో 876 చెరువులలో కోటి 75 లక్షల చేప పిల్లల పెంపకాన్ని చేపడుతున్నట్టు వివరించారు. ఐదు రకాల చేప పిల్లలను ప్రభుత్వం సూచన మేరకు పెంచుతున్నట్టు వివరించారు. కామేపల్లి మండలంలో రూ. 4.53 లక్షల చేప పిల్లలను 55 చెరువులలో పెంచడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను, ప్రోత్సాహకాలను మత్స్య సొసైటీలు, కార్మికులు వినియోగించుకొని అభివృద్ధి చెంది ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ సరిత,సిబ్బంది భాను ప్రసాద్,లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి





సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, పాత లింగాల సొసైటీ బాధ్యులు దొప్ప రమేష్, మధ్యాహ్న రమేష్, అంజయ్య, కిన్నెర రాఘవులు, జగన్నాథం, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కామేపల్లి పెద్ద చెరువు, కెప్టెన్ బంజర మామిళ్ళ చెరువు, కొమ్మినే పల్లి చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని మత్స్య సొసైటీలు ,కార్మికుల భాగస్వామ్యంతో ఏడి శివప్రసాద్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మత్స్య సొసైటీలకు చెందిన మేకల మల్లికార్జునరావు అజ్మీర రాందాస్ నాయక్, కొర్ర రాములు, అజ్మీర కృష్ణ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు తగవు

**-న్యాయం కోసం పోరాడే నాయకులపై ఉద్దేశ పూర్వకంగా కేసులు పెడతారు...?**

**-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుని ఉగ్రవాదిలా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతారా...?**

**-బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
పోలీసులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షున్ని ఒక ఉగ్రవాదిల పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పటం బాధా కరమని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అధికార పార్టీ నాయకులు మాటలని పోలీస్ల అధికారులు రౌడీల్ల వ్యవహరించడం బాధాకర మన్నారు. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల పుల్లయ్య పై కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ అధికారులను వారి చెప్పు చేతల్లో ఉంటూ అక్రమ అరెస్టు చేయడం సరికాదన్నారు. చింతకాని మండలంలో లచ్చుగూడెం గ్రామంలో ఓ రైతు కుటుంబానికి జరిగిన టువంటి నష్టాన్ని ఈ పోలీస్ అధికారులు తీరుస్తారా అని ప్రశ్నించారు. రైతు కుటుంబంగా పార్టీ నాయకుడిగా బాధిత కుటుంబం వైపు భరోసాగా నిలబడినందుకు కక్ష సాధింపుగా పోలీస్ అధికారులు అక్రమ అరెస్టుకు కారణమైందన్నారు. వాస్తవంగా పెంట్యాల పుల్లయ్య నేరం చేసి ఉంటే నోటీసులిచ్చి అరెస్టు చేయలే తప్ప ఇలా దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబడి పోలీసులు ఎక్కించుకొని పోవడం బాధాకరవ ున్నారు. పెండ్యాల పుల్లయ్య ప్రస్తుతం అయ్యప్ప మాల దీక్షలో ఉన్నారని ఆయన వయసు 70 సంవత్సరాలు ఉన్నప్పటికీ పోలీసుల వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ బాధితారపి ాతంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో 10 ఏళ్లు పరిపాల చేసిన కాలంలో ఇలాగే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారా..అని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపుగా వ్యవహారిస్తూ ఇలాంటి అక్రమ అరెస్టులకు పాల్పడుతుం దన్నారు. రాజకీయ నాయకులు వస్తుంటారు పోతు ంటారు కానీ పోలీస్ అధికారులు ఎప్పుడు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుందని గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణన్ని కల్పించవలసిన పోలీస్ అధికారులే గ్రామాలలో





అలజడి సృష్టించేలా వ్యవహరించటం దారుణం అన్నారు. న్యాయం కోసం పోరాడే నాయకులపై ఉద్దేశ పూర్వకంగా కేసులు నమోదు చేసి అక్రమ అరెస్టులు చేస్తే అధికా రులు తగిన విధంగా మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చ రించారు. అధికారులు వాస్తవాలను పరిశీలించి తప్పు చేసిన వారిపై శిక్ష పడేలా పోలీసులు వ్యవహరించాలి తప్ప అక్రమ కేసులు బనాయించే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు తొత్తులుగా మారవద్దని సూచి ంచారు. ఈ సమావేశంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీ రైతుబంధు కన్వీనర్ చావా వేణు, బొగ్గుల వీరారెడ్డి, కురేష్, నాగబాబు, అబ్బూరి రమాన్, శీలం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొందరి రాజకీయ నాయకులు కనుసనల్లో సోషల్ ఆడిట్ అధికారులు

**-మూడు గ్రామపంచాయతీలు వాయిదా.**



**సత్తుపల్లి మేజర్ / వేంసూర్ సూర్య న్యూస్ .**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఏప్రిల్ ఫస్ట్ 2023 నుండి మార్చి 31 2024 వరకు జరిగిన పనులపై గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈజీఎస్ ద్వారా 5.22 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా 1.95 కోట్లు పనులపై గ్రామ సభల ద్వారా సోషల్ ఆడిట్ నిర్వహించిన అనంతరం సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. కాగా కొందరి రాజకీయ నాయకుల కనుసన్నల్లో సోషల్ ఆడిట్ అధికారులు వారు చెప్పిందే వేదం అన్నట్లు నడుచుకున్నారు. దీనిపై పలు గ్రామాల నుంచి వచ్చిన ఉపాధి కూలీలు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. సోషల్ ఆడిట్ పూర్తి అయిన తర్వాత ఎంత రికవరీ అయింది కూడా చెప్పకుండా ఆ అధికారులు తిరుగు ప్రయాణమయ్యారు. కుంచ పర్తి, పల్లెవాడ, వెంకటాపురం, మర్లపాడు గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులపై ఒక ఊరికే సంబంధించిన కొందరు నాయకులు అక్రమాలు జరిగాయంటూ సోషల్ ఆడిట్ ఆపాలంటూ దరఖాస్తు ఇచ్చారు. తిరిగి అదే నాయకులు కుంచపర్తి గ్రామపంచాయతీలో ఎలాంటి అవకతవకలో జరగలేదు నిర్వహించండి అని సోషల్ ఆడిట్ అధికారులకు చెప్పటంతో తిరిగి కుంటి పార్టీ పంచాయతీ సోషల్ ఆడిట్ నిర్వహించారు.రాజకీయ నాయకులు ఆడిందే ఆట పాడిందే పాట అన్న తొందరగా సోషల్ ఆడిట్ కి వచ్చిన అధికారులు నడుచుకోవడం పట్ల ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, కూలీలు ఆశ్చర్యంతో పాటు అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో జరిగిన సోషల్ ఆడిట్ లలో ఎలాంటి సంఘటన ఎప్పుడు జరగలేదని ముక్కున వేలేసుకుంటున్నారు... దీనిపై నమస్తే తెలంగాణ డి ఆర్ డి ఎ అడిషనల్ పీడీ శిరీష ను వివరణ కోరగా ఆయా గ్రామాలకు సంబంధించిన ఉపాధి కూలీలు దరఖాస్తు ఇవ్వటం వల్ల వాయిదా వేసినట్లు చెప్పటం కొసమెరుపు.. సోషల్ ఆడిట్లో విజిలెన్స్ అధికారులు, అమోడ్స్ మాన్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.





మలేషియాలో పామాయిల్ తోటను సందర్శించిన వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు గారు

# వివిధ గ్రామాల్లో బూతుల్లో పార్టీ సభ్యత్వ నమోదుపై చర్చ

**- ఈనెల 29 వరకు సభ్యత్వం టార్గెట్ పూర్తి చేయాలి**

**-జిల్లా సభ్యత నమోదు ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో వివిధ బూతుల్లో పార్టీ సభ్యత్వం నమోదు పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సభ్యత్వం ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ... అక్టోబర్ 29 వరకు సభ్యత నమోదు పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి నాయకుడు కార్యకర్త కలిసి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరికి కృషి చేయాలని కోరారు.రాబోయే కాలంలో బిజెపి ప్రతిష్టంగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నే కృష్ణారావు, పార్టీ మండల అధ్యక్షుడు పాదర్తి సుధాకర్, మైనార్టీ మోర్చా స్టేట్ ఈసీ నెంబర్ ఎస్కె షర్పుద్దీన్,పిట్టల సూరిబాబు,గెల్లా చక్రపాణి, ఎలిగేటి నరసింహారావు బాజా రామకృష్ణ ,ధారావత్ వీరు నాయక్, కందరబోయిన గోపి ఆర్ నాగరాజు,పురాణం సుధాకర్,గెల్లా సాయికుమార్,కొండ హర్ష కుమార్ పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పరిశీలన



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పరిశీలనకు న్యాక్ బృందం వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు సంవత్సరాలకి ఒక మారు సందర్శించే న్యాక్ బృందం లో డా. పురుషోత్తం నాయక్ చైర్ పర్సన్ గా, డా. చంద్రికాలయం మెంబర్ కోఆర్డినేటర్ గా, డా. జోసెఫ్ మెంబర్ గా కళాశాల విద్యా కమీషనర్ ఆఫీస్ నుండి జేడీ రాజేంద్ర సింగ్ తదితరులు ఈ కళాశాలను సందర్శించి కళాశాల అన్ని విభాగాలను పరిశీలించడం జరిగింది. 2018 నుండి 2023 వరకు జరిగిన అభివృద్ధిని మౌలిక వసతులను పరిశీలించి సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు విద్యార్థులతో తల్లిదండ్రులతో, పూర్వ విద్యార్థులతో, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం అవడం జరిగింది. వీరిని కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ రాకేష్ శ్రీరామ న్యాక్ బృందాన్ని సమన్వయపరచగా వారు అన్ని విభాగాలను సందర్శించారు. కళాశాల వసతులపై న్యాక్ బృంద సభ్యులు సంతృప్తిని వ్యక్తపరిచారని ప్రిన్సిపల్ తెలిపారు..

# మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం

**-ఉత్తమ పంపు అపరేటర్లకు ప్రశంస పత్రాలు అందచేత**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి అక్టోబర్ (24): మంచినీటి సరఫరా సహాయకుల శిక్షణ శిబిరం నాల్గు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా శిబిరం గురువారం ముగిసింది. ఈసందర్భంగా ఉత్తమ సేవలందించిన పంపు ఆపరేటర్లకు జిల్లా అధికారుల చేతుల మీదిగా ప్రశంస పత్రాలు అందజేశారు. మంచి నీటి సరఫరాలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, సురక్షిత నీటి సరఫరా ఆపరేటర్లకు శిక్షణా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వాణిశ్రీ, డీఈ నర్సింహరావు, ఎంపీడీవో సురేందర్, సూపర్నిటెండెంట్ రమేష్, ఏఈ నరేంద్రరావు, గ్రిడ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



# పోటీ ప్రపంచంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యత అవసరం - సెందిల్ కుమార్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో సమర్థనం ట్రస్ట్ బెంగళూరు వారి సహ కారంతో విట్స్ కంప్యూ టర్ ఎడ్యుకేషన్ వారిచే నిర్వహి స్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సమర్ధనం దివ్యంగుల సంస్థ రిపోర్టింగ్ మేనేజర్ సెంథిల్ కుమార్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యత లేనిదే ఉద్యోగం రాదని. డిగ్రీ ఉన్నప్పటికీ కంప్యూటర్ , కమ్యూనికేషన్ స్కిల్స్ లేనట్లయితే ఉద్యోగంలో రానించలేరని కావున విద్యార్థులందరూ ఈ ఉచిత శిక్షనను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం నిర్వాహకులను అభినం దించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు , స్టడీ మెటీరియ్ఎల్ లను అందించారు. ఈ కార్యక్రమంలో సమర్ధనం దివ్యాంగుల సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నల్లపు శ్రావణ్ కుమార్, శ్రీహరి, ఉమా శంకర్, ఖమ్మం శిక్షణ కేంద్రం మేనేజర్ అఖిల తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర్లుకు నివాళి



**రఘునాథపాలెం- సూర్య (మేజర్ న్యూస్):**
రఘునాథపాలెం మండలం దొనబండ BRS పార్టీ గ్రామ అధ్యక్షుడు యలమం దల కృష్ణ తండ్రి వెం కటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు.వారి దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మండల అధ్యక్షులు వీరునాయక్,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లక్షణ్ నాయక్,నాయకులు నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు, చిన్నా,నరేష్, ,బాబు,సామెలు తదితరులు పాల్గొన్నారు

## అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్స్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

**ఇల్లందు రూరల్, మేజర్ న్యూస్ సూర్య)** – అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్స్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఎమ్మార్పీ రేటును అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఇల్లందు ఎక్సైజ్ ఎస్సై కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతూ ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయని వైన్ షాపు గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పొడుస్తూ వారు గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారన్నారు. సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్, బీర్ బాటిల్ పై సుమారు రూ 50 నుండి 60 ల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారన్నారు. మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి దళిత కూలీ నాలి వ్యవసాయ కార్మిక ఇతర సామాజిక వర్గాలప్రజలపై అధిక భారం పడుతుందన్నారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న అన్ని మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో 1/ 70 యాక్ట్ ,పీసా చట్టాలు అమలులో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్టు



షాపుల ద్వారా అమాయక గిరిజనులను ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైన్ షాపుల సిండికేట్ వ్యవస్థ లేకుండా చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే ప్రజలకు మద్యాన్ని చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపులలో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ ,నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు నిర్వహిస్తున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపపిల్లలను పలువురు మత్స్యకారులకు జారె అందజేశారు. అశ్వారావుపేట మండలంలో గల గ్రామ పంచాయతీ మరియు మత్స్య సహకార సంఘాల పరిధిలో ఉండే 49 చెరువులకు గాను మొత్తం 3లక్షల బొచ్చె, రోహు, బంగారు తీగ రకాల చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎండి ఇంతియాజ్ అహ్మద్‌ఖాన్, జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు జోగా బుచ్చయ్య, మత్స్యశాఖ మండల ఇంచార్జ్ మిడియం మంగరాజు, సిబ్బంది కోటేశ్వరరావు, భార్గవ్, సూర్య ప్రకాష్, తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ, రవీంద్రనాద్, మత్స్య సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో ఎమ్మెల్యే జారె ముఖాముఖి కార్యక్రమం



సమస్యలపై ఆరా, పరిష్కారానికి కృషి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం మండల పర్యటనలో భాగంగా మొద్దులగూడెం గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో గ్రామంలోని పూర్తి సమాచారం ప్రధాన సమస్యలుగా సీసీ రోడ్లు అంగన్‌వాడీ కేంద్రం యుపిఎస్ పాఠశాలలకు ప్రహరీ గోడలు నూతనంగా నిర్మించుకున్న ఇండ్లకు విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రం అందించారు. త్వరలోనే నిధులు కేటాయించి విద్యుత్ సమస్యను పరిష్కరించి సిసి రోడ్ల నిర్మాణం చేపడతానని అలాగే రెండు పాఠశాలలకు ప్రహరీ గోడలు మంజూరు చేస్తానని వాటితో పాటుగా యుపిఎస్ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తానని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం అదే గ్రామంలో లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థానిక నాయకులతోపాటు రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖలతోపాటు మరికొందరు అధికారులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాంబర్‌ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సంకా ప్రసాద్ అధ్యక్షతన గురువారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నేపధ్యంలో పట్టణ వ్యాపారస్తులు మాట్లాడుతూ అశ్వారావుపేట–భద్రాచలం రోడ్డు వెడల్పు చేసే విషయమై రోడ్ కి ఇరువైపులా ఉన్న వ్యాపారస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కొన్ని వెసులుబాటులు కల్పించే విషయమై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ విషయంపై స్పందించిన జారె మీరు చెప్పిన వాటిని పరిగణనలోకి తీసుకుని నాకు చేతనైన సహాయం మీకు చేస్తానని తెలిపారు. అలాగే కామధేను గోశాల నందు నిన్న రాత్రి జరిగిన షెడ్ కి సంబంధించి ఫారెస్ట్ వారు ఆ పనిని ఆపిన విషయన్ని వారికి తెలియజేయగా దానికి సంబంధించి కూడా ఎమ్మెల్యే స్పందించి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ వారితో మాట్లాడి ఆ షెడ్ నిర్మాణానికి ఏ ఇబ్బంది రాకుండా చూస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో స్థానిక వ్యాపారస్థులు పలువురు ఉన్నారు.

## మహిళ సంఘాలకు రూ.4.24కోట్ల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే





డ్రగ్స్ నియంత్రణలో మహిళలు భాగస్వాములు కావాలి

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు లింకేజీ ద్వారా పలు యూనిట్‌లకు సంబంధించి రూ. 4.24కోట్లకు చెందిన చెక్కును ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ఈ నిధులను మంచిగా వినియోగించుకుని ప్రగతి మండల సమాఖ్య సంఘాల మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలని రాబోయే రోజుల్లో మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తామని అన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల వల్ల ఇటీవల యువత పక్కదారి పడుతున్నందున మహిళా సంఘాలు కూడా మాదకద్రవ్యాల నియంత్రణలో భాగస్వాములవ్వాలని డ్రగ్స్ నిర్మూలనకు అధికారులకు సహకరించాలని సూచించారు. అనంతరం అశ్వారావుపేట మండల గ్రామ పంచాయతీ కార్యాలయంలో దసరా దీపావళి పండగలను పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి స్థానిక మహిళలకు ఎమ్మెల్యే చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బ్యాంక్ అధికారులు, మహిళా శక్తి సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ ఫాషన్ బొటిక్‌ను ప్రారంభించిన వెంకటరెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలో జగదాంబ ఫ్యాషన్ బొటిక్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. బొటిక్ నిర్వాహకులతో కలసి పూజలు నిర్వహించి, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. బొటిక్ ప్రోప్రైటర్ నాగమణి దంపతులు వ్యాపార అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వేల్పుల నరసింహారావు, బానోత్ చందా నాయక్, పోతురాజు నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి వంశీ, భూక్యా అమ్ము నాయక్, పూరేటి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## చలపతి రెడ్డి ఉపేందరిని పరామర్శించిన అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదేం వీరయ్య.





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన మేరెడ్డి చలపతి రెడ్డి ఇటీవల వాహన ప్రమాదంలో కాలుకి శాస్త్ర చికిత్స, అదే గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కొండ బత్తుల ఉపేందర్ బైపాస్ సర్జరీ చేయించుకున్న వారిని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదేం వీరయ్య గురువారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, నెల్లిపాక సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కమటం నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకై ముందస్తుగా టీకాలు వేస్తున్నామని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చర్ల మండల పశు వైద్యులు డాక్టర్ సుధారాణి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ చర్ల మండలంలో అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14 వరకూ గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆమె తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకిన పశువులకు నోటిలో పుండ్లు అవడం, జ్వరం రావడం, నోటి నుండి చొంగ కారడం వంటి లక్షణాలు ఉంటాయని, సూడితో ఉన్న పశువులకు గాలి కుంటు వ్యాధి సోకితే గర్భస్రావం అవుతుందని అన్నారు. ఇటువంటి వ్యాధులు రాకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా టీకాలు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ రమేష్, ఎల్ ఎస్ ఏ సురేష్, వి ఏ హరికాంత్, చందు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి హుండీ ఆదాయం లెక్కింపు

### 3 నెలల 12 రోజుల ఆదాయం రూ 39.34 లక్షలు.



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు గురువారం జరిగింది. మూడు నెలల 12 రోజులకు గాను హుండీ లెక్కింపు లో రూ 39 లక్షల 34 వేల 78 లు వచ్చాయని ఈఓ రజిని కుమారి తెలిపారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం మంజూరు చేయాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలాలు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గుడివాడ రామలక్షణుల భవన్ లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 3లక్షల జనాభా ఉన్న నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఏలా సరిపోతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంటి స్థలం లేక,ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు రాజకీయాలకు అతీతంగా వేయాలని అలా కాకుండా కమిటీల ఎంపికకు సంబంధించి ఆయా గ్రామాలు,మున్సిపాలిటీల వారీగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు సూచించిన తన అనుయాయుల పేర్లను సిఫారసు చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ప్రతీ నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దద్దల కార్తీక్, రాయల పార్వతి, వేముల రమణ తదితరులు బీఎస్పీలో చేరారు. వారికి కామేష్ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, కాకటీ హుస్సేన్, గుగులోత్ సరోజ, పీక మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో బత్తినపల్లి







### వెలగని వీధిదీపాలు...పనిచేయని బోర్లు

### గ్రామంలో తాగునీటి ఎద్దడి

### పత్తాలేని పంచాయతీ కార్యదర్శి

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** చర్ల మండలం తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బత్తినపల్లి గ్రామం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. మారుమూల ఆదివాసీ గ్రామమైన బత్తినపల్లి గ్రామంలోని సమస్యలపై సూర్య ప్రత్యేక కథనం. బత్తినపల్లి గ్రామానికి వెళ్ళే రహదారి నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాకపోవడం, ఉన్న రహదారి వర్షాలకు కొట్టుకొని పోవడంతో రాకపోకలకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా పైప్ లైన్ వేసి ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చారు. కానీ ఇప్పటివరకూ ఒక్క బిందెడు నీళ్ళు కూడా రాలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. అధికారులకు చెప్పినా వారు పట్టించుకోకపోవడం వల్ల గ్రామంలోని చేతి పంపుల పైనే ఆధారపడుతున్నామని, ఆ పంపుల నుంచి చిలుముతో కలసిన నీరు వస్తుందని ఆ నీటిని తాగడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. కాగా గ్రామంలో ఉన్న బోర్లలో కొన్ని పని చేయకపోవడం, ఇంకొన్ని బోర్లకు ఫ్లాట్ ఫాం లేకపోవడం గమనార్హం. తాగునీటి కోసం మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా తమ గోడు పట్టించుకోవడంలేదని అన్నారు. గ్రామంలో వీధిలైట్లు గత ఆరు నెలలుగా వెలగడం లేదని రాత్రి వేళల్లో చీకటిలో విషపు పురుగులు, పాములు తేళ్ళు కాటువేసే ప్రమాదం ఉన్నదని వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి తమ గ్రామానికి రాక సుమారు ఆరునెలలు గడిచిందని గ్రామస్తులు అడిగితే రహదారి సరిగా లేదని సాకులు చెబుతున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. మండల పరిషత్ అధికారులు స్పందించి బత్తినపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### పత్తాలేని పంచాయతీ కార్యదర్శి

తిప్పాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పంచాయతీ పరిధిలోని గ్రామాల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరు నెలలకు ఒకసారి కూడా గ్రామాలను సందర్శించడం లేదని 9 గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో కూడా బత్తినపల్లి గ్రామంలో బ్లీచింగ్ చల్లించ లేదని, వీధిలైట్లు, తాగునీటి సరఫరా లాంటివి పట్టించుకోకుండా ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యలో తిప్పాపురం గ్రామానికి వచ్చి సంతకం పెట్టి ఒక అరగంట ఉండి ఆ తర్వాత వెళ్ళిపోతున్నారని గ్రామస్తులు తెలిపారు. తిప్పాపురం పంచాయతీ పరిధిలో గోరుకొండ, చెన్నాపురం, తిప్పాపురం, బత్తినపల్లి, బట్టిగూడెం, చెలిమెల, ఉయ్యాలమడుగు, ఎర్రంపాడు, రాళ్ళాపురం గ్రామాలు ఉండగా పంచాయతీ కార్యదర్శి కేవలం తిప్పాపురం గ్రామానికి మాత్రమే వస్తున్నారని మిగిలిన గ్రామాలను సందర్శించకుండా ఆయా గ్రామాల్లో సమస్యలను పట్టించుకోకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడని గ్రామస్తులు మండిపడుతున్నారు. పని చేయని కార్యదర్శిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మెగా వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే పాయం



**పినపాక సూర్య (మేజర్ న్యూస్) –** దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర యువజన సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చ నవీన్, పులుగుజ్జు జంపయ్య నేతృత్వంలో అక్టోబర్ 26వ తేదీ నుండి నిర్వహించే దీపావళి మెగా వాలీబాల్ టోర్నీ సంబంధించిన పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గురువారం విడుదల చేశారు. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న గోపాలరావుపేట యువతను ఎమ్మెల్యే పాయం ఈ సందర్భంగా అభినందించారు. యువత ముందు చూపుతో కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, పులుగుజ్జు సాంబశివరావు, అంకతి సమ్మయ్య, సారయ్య, అచ్చా మధు, మార్త మనోజ్, పసల రాము, అచ్చ ప్రశాంత్ పాల్గొన్నారు.

# పాల్వంచలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) : పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో చిన్న బంగారు జాల గుడిపాడు శ్రీనివాస్ కాలనీ ఇందిరా కాలనీ వనమా కాలనీ కాంట్రాక్టర్స్ కాలనీలో సీసీ రోడ్స్ డ్రైన్లకు సుమారు రూ 2 కోట్ల 28 లక్షల నిధులతో కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు గురువారం శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మున్సిపల్ అధికారులపై ఫైరయ్యారు. నాచురకం పనులు చేస్తే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచ కొత్తగూడెం రెండు పట్టణాలతో కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేద్దామని గడిచిన 10 నెలల కాలంలో అనేక నిధులు తీసుకొచ్చి అనేక ప్రాంతాల్లో డ్రైన్లు రోడ్స్ ఏర్పాటు చేశామని, రూ 450 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు విమానాశ్రయానికి ప్రతిపాదనలు పంపామని త్వరలోనే అనుమతులు వస్తాయని తెలిపారు. అధికారులు మున్సిపాలిటీ స్లమ్ ఏరియాలో వారానికి ఒక్కసారైనా పర్యటన చేసి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు పారిశుద్ధం మంచినీళ్ల విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తాసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, మున్సిపల్ డి ఈ, మిషన్ భగీరథ డి ఈ . ఎలక్ట్రికల్ ఏడి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, నూకల రంగారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వీ సంశెట్టి పద్మజ, దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నేరళ్ల రమేష్, శనగరపు శ్రీనివాస్,వెంకటరామయ్య, ఎస్.కె రెహమాన్, ఎస్కె గౌస్, ఎస్కె కరీం, ఎస్కె కరీం , టిడిపి నాయకులు కనగాల అనంతరాములు, ఎలమర్తి అప్పారావు,, ఎలమర్తి రవి,నరేందర్ ఆదినారాయణ, నిమ్మల రాంబాబు(సిపిఐంల్ ), ఎస్కె లాల్ పాషా, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఎస్కె ఖాసీం, తదితరులు పాల్గొన్నారు



# ఇల్లందు ఆర్టీసీ డిపోలో కాలం చెల్లిన బస్సుల స్థానే కొత్త బస్సులు ఏర్పాటు చేయాలి

### సీపీఎం ధర్నా






ఇల్లందు టౌన్,సూర్య, (మేజర్ న్యూస్)- కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. సందర్భంగా సిపిఎం నేతలు సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన సభలో ఇల్లందు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం అమలు లో ఇల్లందు డిపో విఫలం చెందుతున్నదని దానికి కారణం కాలం చెల్లిన బస్సులను కొత్తగా ఏర్పడిన ఇల్లందు డిపోకు ఇచ్చారని అన్నారు. డిపోలో డిజిల్ బంకు లేదని డీజిల్ కొరకు ఖమ్మం కు బస్సులు వెళ్ళి గంటలు , పూటలు నిరీక్షించాల్సి వస్తున్నాదని,సిబ్బందికి రెస్ట్ రూమ్ లు సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని, బస్టాండు లో మౌలిక సదుపాయాలను కల్పించాలని, ఒక్క బస్సులో రెండు బస్సుల పాసింజర్లు ఎక్కుతున్నారని అందుచేత కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని, గిరిజన గ్రామాలకు, గూడెలకు లోకల్ బస్సులు, సుదూర ప్రాంతాలకు గోదావరి ఖని, హైదారాబాద్, విజయవాడ, భద్రాచలం ఇతర ప్రాంతాలకు సర్వీసులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, మునిగంటి లక్ష్మీ, వాసం రాము, తాళ్లూరి పద్మ, యాకూబ్ పాషా, హుస్సేన్, వైకుంఠం, జయరాజు, సుజాత, రామ, వరలక్ష్మి, మౌలాలి, డేనియల్, శ్రీను, వెంకటేశ్వర్లు, రహ్మాన్, సామ్రాజ్యం, రమ, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం మహిళలకు రిజర్వేషన్ ఉల్లంఘన

### మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

### ఏఐకేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి ఎక్స్టర్నల్ రిక్రూట్మెంట్ ఉద్యోగాల భర్తీలో హారిజంటల్ రోస్టర్ రిజిస్టర్ నేపంతో మహిళలకు ఉద్దేశించిన 33శాతం రిజర్వేషన్ అమలులో ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఏఐకేఎంఎస్, బిఎంఎస్ కార్యదర్శి,జెబిసిఐ సభ్యులు సిపిఆర్ఎం ఎస్ పి మాధవ నాయక్ పేర్కొన్నారు. సింగరేణి ఎక్స్టర్నల్ ఉద్యోగాల భర్తీలలో ప్రతి కేటగిరీలో 3 లేదా అంతకంటే ఎక్కువ నోటిఫైడ్ పోస్టులు ఉన్నప్పుడు మాత్రమే మహిళా అభ్యర్థులకు ఒక పోస్ట్ కేటాయించబడుతుందని సింగరేణి రిక్రూట్మెంట్ విభాగము వితండ వాదం చేస్తుందన్నారు. ఈ నిర్ణయం ప్రకారం ఓసి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుసి మహిళ అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఎస్టేట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, వెల్ఫేర్ ఆఫీసర్, ఫారెస్ట్ ఆఫీసర్, ఐఈఉడి ఆఫీసర్ తదితర పోస్టులలో ప్రతి కేటగిరీలో మూడు పోస్టుల ఖాళీలు ఏర్పడటం చాలా అరుదని తెలిపారు. ఓసీ, ఎస్సి, ఎస్టి, బిసి వర్గాల్లో 3 లేదా అంతకంటే ఎక్కువ ఖాళీలు ఏర్పడినపుడు మాత్రమే మహిళా రిజర్వేషన్ కల్పిస్తారన్నారు. అలాంటి పరిస్థితిలో ఆయా కేటగిరీ మహిళ అభ్యర్థులకు 1 లేదా 2 పోస్టులు ఖాళీలు ఏర్పడినపుడు 33% మహిళా రిజర్వేషన్ అమలుకు నోచుకోదని,ఈ పద్ధతి ద్వారా మహిళల రిజర్వేషన్ చట్టబద్ధమైన నిబంధనల ఉల్లంఘన జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు రాజేష్ కుమార్ దరియా , స్టేట్ ఆఫ్ రాజస్థాన్ (అప్పీల్ (సివిల్) 3132 ఆఫ్ 2007) కేసులో ఇచ్చిన తీర్పులో హారిజాంటల్ రోస్టర్ రిజిస్టర్ పద్ధతిని సూచిస్తూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ మార్గదర్శకాలను నిర్దేశించాయి. ఆ తీర్పును అనుసరిస్తూ గౌరవ తెలంగాణ హైకోర్టు కూడా 33% మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఫిబ్రవరి 2024 లో స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశించాయి. ఈ తీర్పు ప్రకారము మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అదే సమయంలో మెరిట్ లో సెలెక్ట్ అయిన మహిళలతో కలిపి 33 శాతం రిజర్వేషన్ లకు పరిమితం చేయాలి. తద్వారా పురుషులకు కూడా న్యాయం జరుగుతుందన్నారు.ఇటీవల తెలంగాణ హైకోర్టు ద్వారా జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల కోసం 2024 ఏప్రిల్ 10వ తేదీ నోటిఫికేషన్ నెం. 87/2024-ఆర్ సి జారీ చేయబడిందని, ఆ నోటిఫికేషన్లో ప్రతి కేటగిరికి మహిళా రిజర్వేషన్ పోస్టులు స్పష్టంగా పేర్కొనబడ్డాయన్నారు.కేంద్ర ప్రభుత్వము మహిళా సాధికారిక కోసం అనేక చర్యలు తీసుకుంటున్న ఈ తరుణంలో సింగరేణిలో 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు విషయము ఉల్లంఘనలు జరపటం శోచనీయమన్నారు.సింగరేణి సంస్థలో ప్రతి క్యాటగిరిలో మూడు పోస్టుల ఖాళీలు ఏర్పడినప్పుడు మాత్రమే ఒక పోస్టు మహిళ అభ్యర్థులకు కేటాయించి భర్తీ చేయబడుతుందని నిర్ణయించడం మూలాన మహిళలకు అన్యాయం జరుగుతుంది. ఈ నిర్ణయము చట్టబద్ధత లేనిది కాబట్టి యాజమాన్యం ఇట్టి నిర్ణయాన్ని ఉపసంహరించి మహిళా రిజర్వేషన్ అమలులో తెలంగాణ హైకోర్టు నోటిఫికేషన్ ఆధారంగా మహిళ అభ్యర్థులకు రాజ్యాంగబద్ధంగా 33% రిజర్వేషన్ అమలు చేసి తగిన న్యాయము చేయాలని కోరారు.

# యోగా జాతీయస్థాయిలో ఫస్ట్ ప్రైజ్ సాధించిన నరేందర్‌నాథ్

### సాయి ఎక్సలెంట్ విద్యార్థికి అభినందనల వెల్లువ



జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్) – మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి సోడెం నరేంద్రనాథ్ భగవత్ యోగా ఛాంపియన్ షిప్ జాతీయ స్థాయిలో మొదటి బహుమతి సాధించాడు. నరేందర్ నాథ్ భగవత్ జూలురుపాడులోని పాపకొల్లు రోడ్ సాయి ఎక్స్ లెంట్ స్కూల్ లో 4వ తరగతి చదువుతున్నాడు. ఆగష్టు 23, 24, 25 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో విజేతగా నిలిచాడు. యోగ చాంపియన్ షిప్ బహుమతి ప్రధానోత్సవం ఈ నెల 21 న కొత్తగూడెం పట్టణంలోని శారదా విద్యాకుటీర్లో ఆర్గనైజర్ గుమలాపురం సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సాయి ఎక్స్ లెంట్ అకాడమిక్ డైరెక్టర్ గోలి వీరభద్రం, సుజాత, ఉపాధ్యాయుల బృందం నరేందర్ నాథ్ కు అభినందనలు తెలుపుతూ చిరు సత్కారం చేసారు. గోలి వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత, మానసిక, శారీరక ధృడత్వం కలిగి ఉండాలని, అందుకు యోగ ఎంతో అవసరమనితెలిపారు. ప్రస్తుత మానవాళి యాంత్రిక జీవనాన్ని సాగిస్తున్నారని, పూర్వంలో మాదిరిగా నేడు ఆటలు లేవని, అందువల్ల చిన్న వయస్సులోనే అనేక ఆరోగ్య రుగ్మతలకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయన్నారు. ఆరోగ్య సమస్యలను అధిగమించాలంటే విద్యార్థులు తప్పనిసరిగా యోగా అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.నరేందర్ కు తల్లిదండ్రులైన శ్రీరామ్ అరుణ లకు పలువురు అభినందనలు తెలిపారు.అకాడమిక్ డైరెక్టర్ సుజాత మాట్లాడుతూ సాయి ఎక్స్ లెంట్ స్కూల్ లో యోగా క్లాసులు నిర్వహించడంతో పాటు నవోదయ,గురుకుల విద్యాలయాల్లో అర్హత సాధించేందుకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు సాయి ఎక్సలెంట్ యాజమాన్యం సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమారి, అనిత, నవీన, జమున, సాహితి, దుర్గా భవాని, భాను, నవ్య, హరిత, పాల్గొన్నారు.

# శౌరి నీ పరామర్శించిన డిసిసి, కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి ఇటీవల గుండెపోటుకి గురి కావడంతో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స తీసుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పోదం వీరయ్య గురువారం జేబీ శౌరి నీ పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలూరు కోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వరరావు, ఓ బి సి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ కందుల వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు తోటా దేవి ప్రసన్న,కొత్తగూడెం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో సత్తా చాటిన దేవి ప్రసన్న



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో దేశంలోని అన్ని రాష్ట్రాలలో కంటే తెలంగాణ రాష్ట్రం ప్రధమంగా నిలిచింది. ఆ ఘనత రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలైన సునీతా రావు ఆ తర్వాత 8 మంది మహిళా కాంగ్రెస్ నేతలు ఆదిక్యతతో నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుంచి మెజార్టీ సాధించిన మహిళా నాయకురాలను ఢిల్లీకి ఆహ్వానించి మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కలంబ అభినందించడం జరిగింది. అనివార్య కారణాల వలన ఢిల్లీ కార్యక్రమానికి వెళ్లలేని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అభినందనలు తెలియజేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మాట్లాడుతూ రానున్నరోజుల్లో అట్టడుగు బలహీన పేద మధ్యతరగతి మహిళలను ఆదుకోవడం కోసం మహిళా కాంగ్రెస్ ఎప్పుడు ముందు ఉంటది. ఏదైతే సభ్యత్వం రుసుము నారీ న్యాయ కి పోవడం జరుగుతుంది తద్వారా నారీ న్యాయ ద్వారా అణగారి నటువంటి పేద మహిళలకు ఉపాధి కలిగించే దిశగా అడుగులు వేస్తున్నారు. రాహుల్ గాంధీ మహిళలకు ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నారీ న్యాయ ద్వారా నిజం చేసే ప్రయత్నం మహిళ కాంగ్రెస్ చేస్తుంది .మహిళా కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తాం అని తెలిపారు. అదేవిధంగా మహిళా కాంగ్రెస్ సభ్యత్వంలో సత్తా చాటి 1,2,4,5,6,7 స్థానాలను సొంతం చేసుకున్న అల్లూరి కృష్ణవేణి, శంభుల ఉషశ్రీ,గాజుల సుకన్య, వేంకొండ పద్మ, చింతల నిర్మలరెడ్డి, కర్మటి పార్వతమ్మ మహిళా నాయకురాలను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అభినందించారు.

## కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల వాల్ పోస్టర్‌లను ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి దయాకర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో ప్రో కబడ్డీకి ధీటుగా ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగుతుయన్నారు. 30 వ తేదిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్ చీకటి కార్తీక్, జనరల్ సెక్రటరీ స్వాతిముత్యం, క్రిస్టఫర్, రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, హనుమంత్ రావు, రాంబాబు, పూనెం శ్రీను, మతిన్, గౌస్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తం





పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్.

ఘనంగా రడం శ్రీను సంస్మరణ సభ.

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా మారిందని పౌర హక్కుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ అన్నారు. ఇల్లందు మండలంలోని కొమరారం గ్రామంలో స్వర్గీయ రడం శ్రీను సంస్మరణ సభ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రజా ఫ్రంట్ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రెడం శ్రీను ను స్మరిస్తూ నాయకులు కార్యకర్తలు మౌనం పాటించారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతన సంజీవరావు,పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యం నిత్య నిర్బంధాలను ఎదిరిస్తూ రడం శ్రీను క్రియాశీల ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావడం గొప్ప కార్యంగా పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో రడం శ్రీను పాత్ర అమూల్యమైనదన్నారు. ఏడవ గ్యారంటీగా పౌర ప్రజాస్వామికి హక్కులు అమలు అని మాట్లాడిన రేవంత్ రెడ్డి పాలన గొంతు ఎత్తిన వారిపై అనిచివేత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారని విమర్శించారు. నిత్య నిర్భందాలను చేదిస్తూ ప్రజాస్వామ్య తెలంగాణ వైపు ప్రయణించడమే రడం శ్రీను కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ సంస్మరణ సభలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి చార్వాక, హైకోర్టు న్యాయవాది నల్ల మాస కృష్ణ, ప్రజా కళామండలి రాష్ట్ర కార్యదర్శి జాన్, ప్రజా కళామండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజనరసింహ, అమరవీరుల బంధుమిత్రుల సంఘం శాంత, శారద , చైతన్య మహిళా సంఘం నాయకురాలు గీత,సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు నాయని రాజు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర బిచ్చ, తెలంగాణ జన సమితి రాష్ట్రం ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, తెలంగాణ జన సమితి నాయకులు నబి సాహెబ్, తుడుందెబ్బ నాయకులు కోడం వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగల రాజేందర్, కొమరారం ప్రాంతీయ నాయకులు మోతిలాల్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వి, కొమరారం, మాణిక్యారం, పోచారం, తదితర గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ అత్యధిక సభ్యత్వ నమోదు కావాలి





మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీనాయక్

**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు –2024 కార్యక్రమాన్ని లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలో వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదు చేశారు. అనంతరం గాంధీనాయక్ మాట్లాడుతు దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని, ప్రతి పక్షాలు ఎన్ని అబద్దపు ప్రచారాలు చేసిన ప్రజలు మోడీ 3వ సారి ప్రధాన మంత్రిని చేసినారన్నారు. అదేవిధంగా ఈ దేశ ప్రజల అభివృద్ధి, భద్రతే ముఖ్యమని పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని ప్రజలు గుర్తించి ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం తీసుకున్నారని, ఇప్పుడు కూడ బీజేపీ సభ్యత్వ రికార్డును మల్లి బీజేపీ పార్టీనే బ్రేక్ చేస్తుందన్నారు. అత్యంత సామాన్యులు కూడ బీజేపీలో జాతీయ అధ్యక్షులు, ప్రధానులు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ప్రజా ప్రతినిధులను చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. ఎటువంటి తారతమ్యాలు లేకుండా కష్టపడి పనిచేసే వారికీ విలువ ఇచ్చే ఏకైక పార్టీ బీజేపీ అని అందుకే ప్రజలు స్వచ్ఛందంగా నేడు బీజేపీ సభ్యత్వాలు తీసుకుంటున్నారన్నారు. మిగిలిన రాజకీయ పార్టీల లాగ సభ్యత్వం చేసుకుంటే ఇన్సూరెన్స్ ఉంటుంది లేక ఇతర లాభాలు ఉంటాయని ప్రజలకు ఆశ చూపి సభ్యత్వాలు చేసే పార్టీ బీజేపీ కాదని ఈ దేశ వ్యాప్తంగా ఎటువంటి అసమానతలు లేకుండా అన్ని రాష్ట్రాలను అభివృద్ధి చేస్తున్న మోడీ పని తీరు బీజేపీ పార్టీ నిర్మాణాత్మకమైన సిద్ధాంతాలు ప్రజలకు చెప్పి సభ్యత్వాలు చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. కేవలం దేశ ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం వారి వ్యక్తి గత జీవితాలు త్యాగం చేసి పని చేస్తున్న ఎందరో మహనీయులు ఉన్న పార్టీ కేవలం బీజేపీ అని అందుకే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీ స్వభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాము. యండపల్లి రమేష్, బొల్లా నవీన్, సాత్విక్, దశరథ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో పోలియో అవగాహన సదస్సు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణంలో ప్రియదర్శిని డిగ్రీ , పీ.జీ కళాశాలలో రోటరీక్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు ప్రపంచ పోలియో దినోత్సవం ను పురస్కరించుకొని పోలియో వ్యాధికి సంబంధించి అవగాహనను కల్పించారు. కళాశాల డైరక్టర్ శ్రీరామనేని చలపతి రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ అధ్యక్షులు పి సుజాత పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోలియో ను నివారించుటలో రోటరీ చాలా డబ్బులు పెడుతుందని కానీ కొన్ని దేశాలలో ఇది నివారించటం కష్టతరం అయిందన్నారు. విద్యార్థులు సమాజంలో ఈ వ్యాదిపట్ల అవగాహనను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్




ఉపాధ్యక్షులు ఉషారాణి, కోశాధికారి సావిత్రి, సిరిమల్ల సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించాలి






**గ్రాట్టీ చట్టం అమలు కోసం పోరాటాలకు సిద్ధం కండి**

**ఖాళీగా ఉన్న టీచర్ హెల్పర్ పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి**

**నాయకులు సాయిబాబు, సునీత**

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – మినీ అంగన్వాడి టీచర్ల నుండి మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ పొందిన వారికి 13,650 పూర్తి జీతాన్ని చెల్లించాలని ఖాళీగా ఉన్న టీచర్ హెల్పర్ పోస్ట్ లను భర్తీ చేయటానికి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటీ చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జాతీయ కోశాధికారి యం.సాయిబాబు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్ ను ప్రైవేట్ పరం చేయడానికి అనేక రకాల కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ రాష్ట్రంలో బిజెపి తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను ఎలా అమలు చేస్తుందని సాయిబాబు ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటీ చట్టాన్ని అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ, చట్టబద్ధమైన సౌకర్యాలు అన్నిటిని కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల సమస్యలను పరిష్కారం చేయకుండా మంత్రి సీతక్క గారు అబద్ధాలతో కాలం వెళ్ళదీస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్దిష్టంగా ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని విమర్శించారు. క్రచ్ సెంటర్లో ఏర్పాటు అంగన్వాడీ కేంద్రాలను బలహీనపరచడం అంగన్వాడీ వ్యవస్థను ప్రైవేటుపరం చేయటంలో భాగంగానే వస్తున్నాయని విమర్శించారు. బిపి,సుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యానికి మందులకుట డబ్బులు లేక కుటుంబ పోషణ గడవక మానసిక ఒత్తిడికి ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మినీ నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన వారి కి పూర్తి వేతనం ఇవ్వాలని గ్రాట్టీ చట్టం అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఇచ్చిన వాగ్దానం ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ నాలుగో తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నవంబర్ 11 వ తారీఖున ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నాలు నిర్వహిస్తున్నామని వీటన్నింటిలో టీచర్లు హెల్పర్లు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**సిఐటియులో చేరిన అంగన్వాడీ టీచర్లు**

పాల్వంచ ప్రాజెక్టుకు సంబంధించిన రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు అంగన్వాడీ టీచర్లు సంఘంలో చేరారు. ఏఐటియుసి నుంచి సిఐటియు పోరాటాలు సిఐటియు విధానాలు సరిఅయినవి భావించి మరల మాతృ సంస్థ అయిన సిఐటియుి యూనియన్‌లో చేరాలని నిర్ణయం తీసుకొని చేరారు వీరికి సిఐటియు నాయకులు కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూనియన్‌లో చేరిన రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తన ఒంట్లో ప్రవహించేది సిఐటియు రక్తం అన్నారు. కార్మికుల తరఫున నిజాయితీగా, నిబద్ధతతో పోరాడుతున్న సిఐటియు యూనియన్‌లోనే తాము చివరి వరకు కొనసాగుతామని పేర్కొన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ ,అధ్యక్షతన జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు జిల్లా అధ్యక్షులు క్నె బ్రహ్మాచారి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి పద్మ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, కె సత్య జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ అంగన్వాడీ టీచర్స్ అండ్ ఎలపర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం విజయశీల, వీరభద్రమ్మ ,పద్మ ,మరియా శకుంతల రాధా,బీ లలిత, సావిత్రి, కళావతి,పుల్లమ్మ అనసూర్య .,సూరమ్మ, హేమలత సావిత్రి రాధా అచ్చుమ్మ భాను సారమ్మతదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు నేడే దీపావళి బోనస్ (పి ఎల్ ఆర్ ఎస్) చెల్లింపు

**బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల**

**గత ఏడాది కన్నా ఇది రూ. 50 కోట్లు అధికం**

**ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు**

**నేటి మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ**

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్‌ను శుక్రవారం సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషమని, ఈ నెల 25 న కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్—సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోలిండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు.

**ఈ నెలలో దీపావళి బోనస్‌తో కలిపి రూ.1250 కోట్ల చెల్లింపులు :**

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పర్సనల్, ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఒకేషనల్ విద్యార్థులకు మెయింటినెన్స్ ఛార్జ్ వేసి భారాన్ని పెంచకండి

**వృత్తి విద్య నైపుణ్యమునకు దూరం చేసే ధోరణి అవలంబించోద్దు**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)** – ఒకేషనల్ ఓజేటి కోసం మెయింటెనెన్స్‌చార్జ్ అని తీసుకొని విద్యార్థులకు భారాన్ని పెంచొద్దని కొత్తగూడెం జిహెచ్ అడిషనల్ సూపర్డెంట్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మెమొరండం అందచేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె.ఫహీమ్ దాదా మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు ఓజేటి కోసం ఒకేషనల్ విద్యార్థుల దగ్గర మెయింటినెన్స్ చార్జీలు అడగడం సరైనది కాదన్నారు. ఒకేషనల్ విద్య అభ్యసించే వారిలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఎక్కువ ఉన్నారని 45 రోజుల ఓజేటీ కోసం మెయింటినెన్స్ ఛార్జ్ ద్వారా విద్యార్థులకు అధిక భారం అవుతుందని, వృత్తి విద్య నైపుణ్యమునకు దూరం చేసే ధోరణి అవలంబించోద్దని కోరారు. సూపర్డెంట్ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లివిద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖయ్యూం, వినయ్, కిషోర్, శివ, రణధీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకై ఉద్యమించాలి

**గత ఏడేళ్లుగా కాంట్రాక్టు, కార్మికుల వేతనాలు పెంచలేదు**

**సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్సులను కార్మికులకు ఇవ్వాలి**

**కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం**

**టియుసిఐ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు పెద్ద బోయిన సతీష్**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** - సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకై ఉద్యమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు పెద్దబోయిన సతీష్ పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం సింగరేణి బంగ్లోస్‌లో కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద జరిగిన కార్యక్రమంలో సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ రంగసంస్థల్లో పెర్మనెంటు కాంట్రాక్టు కార్మికులకు, సింగరేణి సంస్థలో పర్మినెంట్ కార్మికులకు వేతనాలు పెంచారు. సింగరేణిలో అనేక సంవత్సరాల నుండి, సింగరేణిఉత్పత్తి ఉత్పాదకతలో, రెక్కలు ముక్కలు చేసుకొని, 56 డిపార్ట్మెంట్లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులపట్ల గత ప్రభుత్వాలు చిన్నచూపు చూసి ఈ కార్మికుల వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. శాసనసభలో స్వపక్ష ప్రతిపక్షా ఎమ్మెల్యేలు నిలదీస్తే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరని మాట్లాడిన అబద్దాల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే చెల్లిందన్నారు. ఎన్నికలలో సింగరేణిలో ఆపార్టీని నామరూపాలు లేకుండా చేశారని ఈ ప్రభుత్వానికి గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు అనేక హామీలు ఇచ్చారని కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వారిని పేర్మినెంట్ చేస్తామని వారి వేతనాలు పెంచుతామని అనేక చోట్ల అన్నారని ఆ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వార్షిక లాభాలలో ఇచ్చినందుకు అభినందనలు తెలియజేశామని గుర్తు చేశారు. ఇది మాత్రం సంవత్సరానికి ఒకసారి వచ్చేది లాభాలలో వాటా అని రోజువారి వేతనంలో జీతం పెరిగితే కార్మికుల కుటుంబాలకు ఉపయోగం జరుగుద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2013 నుంచి కోల్ ఇండియాలో హైపర్ కమిటీ వేతనాలు చెల్లిస్తున్నారని, మన సింగరేణిలో మాత్రం అప్పటి చైర్మన్ శ్రీధర్ గారు రాష్ట్ర ప్రభుత్వం మోండి కేసిందన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈ వేతనాలు సింగరేణి కూడా ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసరధరలు కనుగుణంగా కార్మికుల వేతనాలు లేవని అన్నారు. దీని మూలాన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 22ను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేసి కార్మికుల వేతనాల పెంపుదలకు పూనుకోవాలని సింగరేణి పరిధిలో ఉన్న కోల్ బెల్టు ఎమ్మెల్యేలు, ఎంపిలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలన్నారు. ధరలు రోజురోజుకి ఆకాశాలు అందుతున్న తరుణంలో కార్మికుల జీతాలు పెరగక చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా న్యాయం జరుగుద్దని ఎదురుచూస్తున్నారని లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సంవత్సరాల తరబడి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సొంత ఇల్లు లేక కిరాయిలు కట్టలేక వచ్చే జీతంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ తరుణంలో యాజమాన్యం మంచి సహృదయంతో ఆలోచించి సింగరేణిలో ఖాళీగా పడా పడి ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్ నాగమ్మ మణెమ్మ అస్లీ. కాంతి. ఉమేష్. రోజా. మల్లేష్. శారద. మంగమ్మ.సురేష్. పాల్గొన్నారు.